నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

శుక్రవారం 14 జులై 2023 | 1

కఠిన సేవా పథకానికి జిల్లాకు చెందిన ముగ్గురు కానిస్టేబుళ్లు ఎంపిక

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాకు చెందిన ముగ్గురు కానిస్టేబుళ్లు కఠిన సేవా పథకానికి ఎంపికయ్యారు. జిల్లాలోని ముగ్గురు కానిస్టేబుల్స్ ఈ పథకానికి ఎంపిక కావడం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వహించి తనదైన ముద్ర వేసుకున్నారు. ములుగు జిల్లాలోని కానిస్టేబుల్స్ ఈ కుమారస్వామి, బి రాజు, వి ప్రసాద్ పోలీస్ శాఖలు ప్రతిష్టాక ముఖమైన కఠిన సేవా పథకానికి రాష్ట్రంలోనే 58 మంది ఎంపిక కాగా జిల్లా నుంచి ఈ ముగ్గురు ఉండడం విశ్లేషంగా మారింది. ఈ సందర్భంగా ములుగు ఎస్పి గౌస్ ఆలం ఈ ముగ్గురు కానిస్టేబుళ్లను అభినందించారు.



వచ్చేనెల 2న అవిశ్వాస తీర్మానం

ఎంపీడీఓ రవీంద్రనాథ్

నవతెలంగాణ-మహాదేవపూర్

వచ్చేనెల 2న ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ఉంటుందని ఎంపీడీవో రవీంద్రనాథ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ రాణీ బాయిపై అవిశ్వాసం పెట్టాలని జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ శ్రీనివాస్‌కు ఆరుగురు వినతులు అందజేశారని, ఎంపీటీసీలు ఈనెల 6న ఆర్డీఓకు వినతి పత్రం అందించారన్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వచ్చే నెల2న ఉదయం 11 గంటలకు అవిశ్వాస తీర్మాణం ఉంటుందని తెలిపారు.



రేవంత్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా సబ్ సబ్‌స్టేషన్ ముందు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ రవీందర్‌రావు పాల్గొని మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల పాటు ఉచిత కరెంట్ ఇస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుందని అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రోజుకోరకంగా మాట్లాడుతూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నాడని అన్నారు. రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేకి అని ఆయన అధికారంలోకొస్తే మూడు గంటల విద్యుత్ మాత్రమే ఇస్తారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు భానోత్ రవికుమార్, పరకాల శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, కన్నా వేణు, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక పార్టీలను తరిమికొట్టాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ - వర్ధన్నపేట

రైతు వ్యతిరేక పార్టీలను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలుపునిచ్చారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి భారీ నిరసనతోపాటు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజు చెయ్యాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమ పథకాల్ని ప్రవేశ పెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తుంటే మరోపక్క రైతు సంక్షేమ పథకాల పట్ల రేవంత్ రెడ్డి ఇంత ద్వేషంతో మాట్లాడడం అత్యంత హేయమైన చర్య అన్నారు. రైతుల సంక్షేమం కోసం ఏనాడు ఆలోచించని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్ పాలనలో రైతులకు అందుతున్న సంక్షేమ అభివద్ధి ఫలాలను అధికారంలోకి వస్తే అందకుండా చేస్తామంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నాడు తెలంగాణ ఉద్యమంపై తుపాకీ ఎక్కి పెట్టిన రేవంత్ రెడ్డి, నేడు పచ్చని తెలంగాణను చూసి విషం చిమ్ముతున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ అధ్యక్షుడికి రాబోయే ఎన్నికలలో రైతులే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రేవంత్‌రెడ్డి వేంటేనే క్షమాపణ చెప్పాలని అన్నారు. రేపు, ఎల్లుండి అన్ని మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, జిల్లా కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు రైతులు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



రైతులను విస్మరిస్తే సహించేది లేదు

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దేశానికే అన్నం పెట్టే రైతన్నను విస్మరిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ పై కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని జంగేడు సబ్ స్టేషన్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మాట్లాడుతూ... స్వరాష్ట్రంలో వ్యవసాయం బాగుండాలని ఆలోచనతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతాంగానికి 24 గంటల కరెంటు, రైతుబంధు రైతు బీమా అందిస్తూ రైతాంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణను వ్యవసాయంలో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక వ్యవసాయం అంటే పండగలాగ భావిస్తున్న రైతులను కించపరుస్తూ రేవంత్ రెడ్డి మాట్లాడం సరికాదని అన్నారు. వెంటనే రైతాంగానికి క్షమాపణ చెప్పకుంటే భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రైతులఆత్మ హత్య లు లేని తెలంగాణా గా మార్చి అన్నపూర్ణ తెలంగాణా గా మార్చి బంగారు తెలంగాణాగా తీర్చిదిద్దారాని అన్నారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సారధ్యంలో బీఆర్ఎస్ అధికారం లోకి రావడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్స్, కో ఆప్షన్ మెంబెర్స్, జిల్లా అర్బన్ పార్టీ నాయకులు, యువజన, మహిళ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ప్రజా ఆగ్రమానికి గురికాక తప్పదు : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ-జనగామ



ప్రజా ఉపయోగాలకనుకూలంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల విమర్శిస్తే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ టూర్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు రైతులకు సరిపోతుందని అనడంతో పాటు ప్రజా సంక్షేమ పథకాలను కించపరిచేలా మాట్లాడినందుకు గురువారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. బీఆర్ఎస్ రానున్న ఎన్నికల్లో 119 సీట్లు గెలుచుకొని జెండా ఎగరవేస్తుందన్నారు. కర్ణాటకలో గెలిచినంత మాత్రాన తెలంగాణలో ఏదో జరుగుతుందని భ్రమ పడడం కాంగ్రెస్‌కు కలగానే మిగులుతుందన్నారు. నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



పోలిస్ అధికారులకు మెడల్స్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

75వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా భారత ప్రభుత్వం పోలీసు అధికారులకు కేటాయించిన మెడల్స్‌ను ఎన్‌పిడిసిఎల్ సిఎండి అన్నమనేని గోపాల్‌రావు వారికి అందచేశారు. గురువారం ఎన్‌పిడిసిఎల్ కార్యాలయంలో ఛీఫ్ విజిలెన్స్ అధికారి బి. జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎండి డిఎస్పీ, సిఐలు, ఎస్సైలకు మెడల్స్‌ను అందచేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు సంబంధితాధికారులకు పంపించారు. డిఎస్పి వివి రమణ మూర్తి, సిఐలు డి. శ్రీలక్ష్మీ, కర్రె స్వామి, జె రాజశేఖర్, ఎ. సురేష్, ఎస్సైలు కె. కుమారస్వామి, కె. సుధాకర్, జె. మహేందర్‌రావు, ఎ. నిరంజన్‌రెడ్డి, కె. రాయప్ప, డి. లవన్‌కుమార్, యం. సత్యం, డి. ఎల్లాగౌడ్, జె. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దత్తత గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ ఏ గోపాల్‌రావు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దత్తత తీసుకున్న గ్రామాల్లోని అన్ని సమస్యలను పరిష్కరించాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ ఎ గోపాల్‌రావు అధికారులను ఆదేశించారు. గురువారం సర్కిళ్ల ఎస్ఇలు, డిఈలు, ఎడిఈలు, ఏఈలు, ఎస్ఏఓలు, ఏఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సిఎండి మాట్లాడుతూ మీటర్లను తనిఖీ చేసి కాలిపోయిన, పనిచేయని మీటర్లను మార్చాలన్నారు. నష్టాల్లో వున్న ఫీడర్లను గుర్తించి నష్టాలకు గల కారణాలను విశ్లేషించి నష్టాలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ బకాయిలపై దృష్టి సారించి వసూళ్లు జరిగేలా చూడాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ల ఫెయిల్యూర్లు కాకుండా ఎప్పటికప్పుడు లోడ్ చెక్ చేసుకుంటూ వాటిపై లోడ్ భారం పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రోలింగ్ స్టాక్ పెంచుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల తరలింపుకు శాఖ పరమైన వాహనాల్లోనే చేయాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాలపై దృష్టి పెట్టి బ్రేక్ డౌన్, ట్రిప్పింగ్స్ కాకుండా అందరూ అప్రమత్తంగా వుండాలన్నారు. ఉద్యోగులకు నిర్దేశించిన నివాస స్థలంలోనే వుండాలన్నారు. వర్క్ ఆర్డర్స్ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌డి, పి అండ్ ఎంఎం డైరెక్టర్ బి. వెంకటేశ్వర్‌రావు, ఐపిసి అండ్ ఆర్ఎసి డైరెక్టర్ పి. గణపతి, కమర్షియల్ డైరెక్టర్ పి. సంధ్యారాణి, ప్రాజెక్ట్ అండ్ ఆపరేషన్ డైరెక్టర్ పి. మోహన్‌రెడ్డి, ఫైనాన్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ వి. తిరుపతిరెడ్డి, సిజిఎంలు అశోక్‌కుమార్, సదర్‌లాల్, మధుసూదన్, కిషన్, బీకంసింగ్, రాజ్‌చౌహాన్ పాల్గొన్నారు.

పరకాలలో మళ్లీ ఉద్యమకారుల లొల్లి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలో మళ్లీ ఉద్యమకారుల లొల్లి షురూ అయ్యింది. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కాకుండా ఉద్యమకారుడికే పార్టీ టికెట్ ఇవ్వాలని ఉద్యమకారులు ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని డిమాండ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే తాజాగా ఈ డిమాండ్ చేసిన ఉద్యమకారులను బీఆర్ఎస్ నుండి బహిష్కరిస్తున్నట్లు బీఆర్ఎస్ నేతలు ప్రకటించారు. దీంతో పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరకాల ప్రాంతానికి చారిత్రక నేపథ్యముంది. కొత్త జిల్లాల ఆవిర్భావంతో పరకాల తన అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదమేర్పడింది. పరకాలను కాదని, భూపాలపల్లి కేంద్రంగా జిల్లాను ప్రకటించడాన్ని పరకాలవాసులు తీవ్రంగా వ్యతిరేకించారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం పరకాల జిల్లా డిమాండ్‌ను పట్టించుకోకపోవడంతో పరకాల పట్టణంలోని వ్యాపారులు, విపక్షాలు, ప్రజాసంఘాలు 'జాక్'గా ఏర్పడి నెలలపాటు ఆందోళనా కార్యక్రమాలను నిర్వహించాయి. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఈ కార్యక్రమాలు కంటిలో నలుసులా మారాయి. టీడీపీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన 'చల్లా', రెండోపర్యాయం బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. ఈ క్రమంలో తనతో టీడీపీ నుండి బీఆర్ఎస్‌లోకి వచ్చిన వారికే 'చల్లా' పెద్ద పీట వేయడాన్ని సహజంగానే బీఆర్ఎస్ శ్రేణులు జీర్ణించుకోలేకపోయాయి. పదవులన్నీ గతంలో టీడీపీ నుండి వచ్చిన వారికే దక్కడం అసంతృప్తికి బీజం వేసింది. ఆ అసంతృప్తే నేడు ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది మళ్లీ అసమ్మతిగా మారి ఉద్యమకారులకే టికెట్ ఇవ్వాలని బహిరంగంగా డిమాండ్ చేయడానికి కారణమైంది. ఏదేమైనా డిమాండ్ చేసిన నేతలిద్దరినీ సస్పెండ్ చేయడం ద్వారా సమస్య సద్దుమణుగుతుందా ? లేక తీవ్రతరమవుతుందా ? అనేది చర్చనీయాంశంగా మారింది. పరకాలలో జరగాల్సిన అభివృద్ధి యావత్తు భూపాలపల్లి జిల్లాకేంద్రం కావడంతో భూపాలపల్లి అభివృద్ధి పథంలో పయనించడం గమనార్హం. ఈ క్రమంలో వ్యాపార వర్గాలు సైతం తమ వ్యాపార లబ్ది కోసం పెద్ద ఎత్తున భూపాలపల్లి కేంద్రానికి తరలిపోయారు. ఈ క్రమంలో పరకాల పట్టణం నియోజకవర్గ కేంద్రంగానే మిగిలింది. అటు నియోజకవర్గాల పునర్విభజనలోనూ పరకాలకు తీవ్ర అన్యాయం జరిగిందని పరకాల వాసులు భావిస్తున్నారు. పరకాలతో నిత్యం సంబంధాలు కలిగి వుండే రేగొండ, చిట్యాల, భూపాలపల్లి, శాయంపేట మండలాలను విడగొట్టి భూపాలపల్లి నియోజకవర్గ కేంద్రంగా పరకాల మండలాన్ని మాత్రమే వేరు చేయడాన్ని ఈ ప్రాంత వాసులు జీర్ణించుకోలేకపోయారు. నిత్యం విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు, నిత్యావసర సరుకుల కోసం పరకాలకు వచ్చే ఆయా మండలవాసులు సైతం భూపాలపల్లిని నియోజకవర్గం చేసి ఆ మండలాలను అందులో విలీనం చేయడాన్ని జీర్ణించుకోలేకపోయారు. ఈవిధంగా పరకాల ప్రాంతానికి జరిగిన అన్యాయం అంతా ఇంతా కాదు. గతం నుండి కూడా పరకాల ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతూనే వచ్చింది. 1986లో పరకాల కేంద్రంగా సబ్‌కలెక్టర్ కార్యాలయం వుండేది. ములుగు రెవెన్యూ డివిజన్ యావత్తు పరకాల కేంద్రంగానే పనిచేసేది. చందూలాల్ మంత్రి అయ్యాక పరకాలలోని ఆర్‌డిఓ కార్యాలయాన్ని అర్ధరాత్రి ములుగుకు తరలించారు. దీన్ని నాడు పరకాలలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ క్రమంలో మంత్రి చందూలాల్ పరకాలలో పర్యటించినప్పుడు చెప్పులతో దాడి చేసిన సందర్భముంది. నాటి నుండి నేటి వరకు పరకాల ప్రాంతానికి నిత్యం అన్యాయం జరుగుతూ వస్తుందన్న భావనలో ఈ ప్రాంత వాసులున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పరకాల ప్రాంతం కీలక పాత్ర పోషించింది. మరో జలియన్ వాలా భాగ్ పరకాలగా ప్రసిద్ధిగాంచింది. ఇంత చారిత్రక నేపథ్యమున్న పరకాలను పట్టించుకోకపోవడాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు. నర్సంపేట, భూపాలపల్లి కంటే అభివృద్ధిలో నాడు ముందున్న పరకాల నేడు వెనుకబడడానికి కారకులు ఎవరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నిరసనలు ఉవ్వెత్తున లేస్తే ఏ రాజకీయ పార్టీకి ఆశనిపాతంలా మారుతుందన్నది చర్చనీయాంశంగా మారింది.



కోర్టుకు హాజరై చీఫ్‌విప్ దాస్యం

నాలాలపై అక్రమ కట్టడాలు నిర్మిస్తే సహించే ప్రసక్తే లేదు : దాస్యం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పరువు నష్టం దావా కేసులో భాగంగా గురువారం హనుమకొండ అదాలత్ లోని జిల్లా కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ హనుమకొండ నాయింనగర్‌లోని పెద్ద నాలాపై చైతన్య డిగ్రీ కళాశాల యాజమాన్యం అక్రమ నిర్మాణం చేసిందని, 2016 సెప్టెంబర్ లో తెలంగాణ వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా అక్రవ నిర్మాణాల వల్ల నీరంతా నయీమ్ నగర్‌లో లోతట్టు ప్రాంత ఇళ్లలోకి చేరిందని, అక్రమ కట్టడాలను తొలగించి నాలాల గుండా నీరు ప్రవహించేలా చూడాలని కేటీఆర్ ఆదేశించాడని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అధికారులు అందరితో కలిసి నాలాల పర్యవేక్షణకు వెళ్లామని, ఆ సమయంలో చైతన్య డిగ్రీ కాలేజ్ యజమాని పురుషోత్తం రెడ్డి ఉద్దేశపూర్వకంగా తనపై తప్పుడు ఆరోపణలు చేశారని అన్నారు. న్యాయస్థానంపై పూర్తి నమ్మకంతో తప్పుడు ఆరోపణలపై పురుషోత్తం రెడ్డిపై ఆ రోజున పరువు నష్టం దావా వేసినట్టు తెలిపారు. నేడు హన్మకొండ జిల్లా కోర్టులో జడ్జికి సాక్షాధారాలు అందించామని తెలిపారు. జులై 24న మళ్లీ కోర్టుకు హాజరుకావాలని సూచించినట్టు తెలిపారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారే ప్రజా ప్రజాప్రతినిధులపై తప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాట్ అవగాహన కేంద్రాలను కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - ములుగు



రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఈవీఎం, వీవీ ప్యాట్ పోలింగ్ శిక్షణ అవగాహన కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య గురువారం సందర్శించి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిధిలో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు, ఈవీఎం, వీవీ ప్యాట్ పోలింగ్ శిక్షణ అవగాహన ఓటింగ్ ప్రక్రియను ఈవీఎం, వీవవీ ప్యాట్ పనిచేసే విధానాన్ని మాక్ ఓటింగ్ వివరాలను నమోదు చేయడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆయన వెంట ఏవో విజయభాస్కర్, ములుగు నాయబ్ తాసిల్దార్ చంద్రశేఖర్ ఉన్నారు.

ఆర్‌ఓఎఫ్‌ఆర్ హక్కు పత్రాలు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని రాంనగర్ పంచాయతీలో ఆర్‌ఓఎఫ్‌ఆర్ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం సర్పంచ్ భూక్య మోహన్ రాథోడ్ ఆధ్వర్యంలో పండుగలా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ రాథోడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ఎల్బీనగర్ మాన్య తండా రాంనగర్ గ్రామాలు కలిసి ఉండగా ఆర్వోఎఫ్ ఆర్‌లో భాగంగా సుమారు 400 ఎకరాలకు 123 మంది రైతులకు ఆర్ఎఎఫ్ఆర్ హక్కు పత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమం ప్రారంభంలో రైతులు ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, జగదీష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్,డీఆర్డీఏ పీడీ నాగ పద్మజ హాజరై మాట్లాడారు. గిరిజన రైతులు ఎన్నో ఏళ్ల శ్రమ ఫలితం ఈఆర్‌ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలు అని అన్నారు. రైతులు రైతుబంధు, రైతు బీమా వ్యవసాయ రుణాలు పొందేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. తాసిల్దార్ అల్లం రాజకుమార్ మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదుగుదలకు ఈ హక్కు పత్రాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ హక్కు పత్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ హక్కు పత్రాల నిర్వహణ కార్యక్రమంలో సర్వే నుండి నేటి వరకు సర్పంచ్ మోహన్ కృషి ఎంతో ఉందని అన్నారు. అనంతరం అధికారులను రైతులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓఎఫ్ఆర్ కమిటీ అధ్యక్ష హర్జీనాయక్. సనప కృష్ణారావు పంచాయతీ కార్యదర్శి అంజుం బేగం, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

ఆగస్టులో సీఎం కేసీఆర్ భూపాలపల్లి పర్యటన

రాష్ట్ర మహిళా, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవనం, పోలిస్ భవనం, వైద్య కళాశాల భవనం పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర మహిళా గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆర్‌అండ్‌బీ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి స్థానికంగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్, పోలిస్ భవనం, వైద్య కళాశాల పనులను మంత్రి పరిశీలించారు. భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో రూ.2 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం, రూ.కోటి50లక్షలతో సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వైద్య కళాశాల, పోలిస్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 15 ఎకరాల్లో రూ.59కోట్ల45 లక్షలతో చేపట్టిన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం పనులలో వేగం పెంచాలన్నారు. ఆగస్టులో సీఎం కేసీఆర్ సమయం తీసుకుని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య కారణమైన ఆచార్య జయశంకర్ పేరును శాశ్వతంగా నిలిచిపోయేలా భూపాలపల్లి జిల్లాకు పెట్టారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఫలితంగా భూపాలపల్లి రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. వైద్య కళాశాల పనులు వేగవంతం చేస్తున్నామని ఆగస్టులో కౌన్సిలింగ్ నిర్వహించి సెప్టెంబర్‌లో తరగతులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయ పనులను పరిశీలన

జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పోలిసు కార్యాలయ భవన నిర్మాణ పనులను గురువారం మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా జిల్లా డిపిఓ ఆఫీస్ పూర్తి చేయాలని తెలిపారు. ఆగస్టు చివరి నాటికి జిల్లా పోలిస్ కార్యాలయంతో పాటు కలెక్టరేట్, మెడికల్ కాలేజ్‌ను సీఎం ప్రారంభించనున్నారని వెల్లడించారు. మంత్రి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజు దేవ్ డే,డీఎంహెచ్ శ్రీరామ్, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రాణి, గ్రంధాలయ చైర్మన్ బుర్ర రమేష్, అదనపు ఎస్పీ ఏఆర్ వి శ్రీనివాసులు, భూపాలపల్లి డిఎస్పీ ఏ రాములు, ప్రజాప్రతినిధులు, పోలిసు అధికారులు ఉన్నారు.

దేశ వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్న ప్రధాని మోడీ

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

నవతెలంగాణ-మహబూబాబాద్



తొమ్మిదేండ్లలో భారత వ్యవసాయరంగాన్ని విశ్లేషించినప్పుడు ప్రధాని దేశ వ్యవసాయాన్ని, స్వయం సమృద్ధిని దెబ్బతీస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. గురువారం తెలంగాణ రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం స్థానిక పెరుమళ్ళ జగన్నాథం భవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ.. తొమ్మిదేండ్లలో మోడీ ప్రభుత్వం ప్రస్తుత 2023-24 బడ్జెట్ పరిశీలిస్తే వ్యవసాయరంగానికి, వ్యవసాయ పరిశోధనలకు, పశుసంవర్ధక శాఖకు కలిపి రూ.1,29,723 కోట్లు 2.88 శాతం మాత్రమే కేటాయించారని అన్నారు. అమెరికా, చైనా దేశాలు తమ బడ్జెట్లో 7శాతం వ్యవసాయ రంగానికి కేటాయించి ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచుతున్నాయని అన్నారు. పీఎం ప్రణామ్ పథకం పేరుతో సేంద్రియ వ్యవసాయం వైపు ప్రచారం చేస్తూ ఎరువుల సబ్సిడీకి రూ. 49,402 కోట్లకు కోత పెడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఎరువుల వినియోగం శాస్త్రీయంగా పెంచకపోవడం వల్ల ఉత్పాదకత తగ్గుతున్నదని అన్నారు. హెక్టార్‌కు చైనాలో 80 టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కాగా, అమెరికాలో 60 టన్నులు ఉత్పత్తి అవుతున్నాయని, కానీ భారతదేశంలో 25 టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. వాస్తవానికి పత్తి, పాలు, మాంసం, మిరప, పసుపు, కోడి గుడ్ల ఉత్పత్తులలో ప్రపంచంలో మనం ప్రథమ స్థానంలో ఉన్నపటికీ దిగుమతులు చేసుకుంటున్నామని అన్నారు. సహకార సంఘాలను తగ్గించి 90 వేలకు కుదించారని అన్నారు. కార్పొరేట్ సంస్థలు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టి రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రాకుండా చేసి, రైతులు ఆత్మహత్యలకు పాల్పడేటట్టు విధానాలు రూపొందిస్తున్నాయని అన్నారు. మోడీకి బుద్ధి చెప్పడానికి రైతాంగం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలం గాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి లు మార్తినేని పాపారావు ఉపాధ్యక్షులు నంబూరి మధు, నళ్ళపు సుధాకర్ ,ధరవత్ బుజ్జి కమిటీ సభ్యులు మల్లడి కోటయ్య, మంకిని తిరుపతి రావు,కొమ్మినేని వెంకట్రాంనర్సయ్య పెరుమాళ్ల పుల్లయ్య ప్రభాకర్ రెడ్డి, జోగ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు

జిల్లా యువజన, క్రీడా అధికారి పీవీఆర్ చారి



నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ పాఠశాల వారి జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాల కొరకు జిల్లాస్థాయి ప్రవేశ ఎంపికలు టీఎస్ ఆర్జేసీ జాకారంలో గురువారం ముగిసినట్లు జిల్లా యువజన,క్రీడా అధికారి పివిఆర్ చారి తెలిపారు. మండలస్థాయిలో మెరిట్ సాధిం చిన విద్యార్థులు బుధ,గురువారం ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో మెరిట్ సాధించిన విద్యార్థులు ఈనెల 24 నాడు హకీంపేట మేడ్చల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొంటారని, ఒక రోజు ముందే అక్కడ చేరుకోవాల్సిన ఉంటుందని పివిఆర్ చారి తెలిపారు. ఈ సెలెక్షన్లకు క్రీడా అధికారులు జి మల్లయ్య, మదన్ మోహన్, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, లవనిక, కష్ణ, లావణ్య, కోచ్ అసిలాల్, పి.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

జీపీఎఫ్ సేవలను సత్వరమే చేపట్టాలి :ఎస్టీయూ



నవతెలంగాణ -ములుగు

ఉపాధ్యాయులకు సంబంధించిన జీపిఎఫ్ సేవలను సత్వరమే చేపట్టాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏళ్ల మధుసూదన్, సతీష్ కుమార్ కోరారు. ములుగు జిల్లా కేంద్రంలోని జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి నివాసంలో ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా చైర్ పర్సన్ బడే నాగజ్యోతిని మర్యాద పూర్వకంగా కలిసి జిల్లాలోని ఉద్యోగుల జెడ్పీ జీపీఎస్‌సేవల కోసం ప్రత్యేక విభాగం ను ఏర్పాటు చేసి, ఉపాధ్యాయ ఉద్యోగులకు జీపీఎస్ సంబంధింత సేవలను సత్వరమే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఏళ్ళ మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మూడ్ కసన్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి దాసరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీరెల్లి గ్రామాన్ని ఎన్పీడీసీఎల్ డీఈ పుల్సం నాగేశ్వరరావు సందర్శన





నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని బీరెల్లి గ్రామాన్ని ఎన్పీడీసీఎల్ డీఈ పుల్సం నాగేశ్వరరావు, ఏఈ వేణు కుమార్, సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, లైన్మెన్లు, జూనియర్ లైన్మెన్లు, విద్యుత్ సిబ్బందితో కలిసి గురువారం సందర్శించారు. పుల్సం నాగేశ్వరావు తాడ్వాయి మండలం ఏజెన్సీ ప్రాంతంలోని పంబాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో స్థానిక సర్పంచ్ జాజ చంద్రం, ఉప సర్పంచ్ వంగరి అనసూర్య, గ్రామస్తులతో కలిసి ఘనంగా సన్మానించారు. బీరెల్లి గ్రామపంచాయతీలోని ఆశన్నగూడ ఎల్లాపూర్ గ్రామాలకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని, బీరెల్లి గ్రామంలో 24 కొత్త విద్యుత్ స్తంభాలు మంజూరు చేయాలని, ఎస్సీ కాలనీలో బొర్రయ్య ఇంటి పైనుండి విద్యుత్ లైన్ ఉండడంతో దాన్ని మార్చాలని సర్పంచ్ కోరారు. బీరెల్లి గ్రామంలో వ్యవసాయానికి ఉపయోగపడే ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లోని ఎలాంటి విద్యుత్ సమస్యలున్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో మిడిల్ పోల్స్ వెంటనే వేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ వారు కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే ఉచితంగా విద్యుత్ పొందవచ్చాని అన్నారు. ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్లు అందించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి ఎన్పీడీసీఎల్ ఏఈ వేణు కుమార్, సబ్ ఇంజనీరింగ్ జ్ఞానేశ్వర్, ఉప సర్పంచ్ వంగరి అనసూయ సదానందం, టిఆర్ఎస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ పోగు నాగేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా సమావేశంలో వెంకటేష్ మాట్లాడారు. కేంద్ర మోడీ సర్కార్ ప్రజా, దళిత, గిరిజన, మహిళా,కార్మిక, కర్షక ,కూలీ, ఆదివాసి వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేయడం వల్ల పోడు పట్టాలు రావట్లేదన్నారు. విద్యుత్ సంస్కరణ పేరుతో పెద్ద ఎత్తున ప్రజల మీద భారం మోపుతున్నారని ఆరోపించారు. మోటార్లకు మీటర్లు పెట్టడం వల్ల రైతాంగంతో పాటు విద్యుత్ సంస్థలు నిర్వీర్యమ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం తెచ్చి చరిత్రను వక్రీకరిస్తున్నారన్నారు. ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఒకే దేశం, ఒకే భాష ,ఒకే పాలన విధానాన్ని మోడీ సర్కార్ సాప కింద నీరు లా ప్రవేశపెడుతున్నాడని మండిపడ్డారు. డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుంచి తొలగించాడని,కరోనా నివారించడంలో విఫలమయ్యాడని వివరించారు. విపరీతంగా ధరలు పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాడని అన్నారు. పెట్రోలు, డీజీల్,గ్యాస్, నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచి పేదలపై భారాలు పెద్దలకు రాయితీలు ఇస్తున్నారన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల పేరిట కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చాడన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్నాడని అన్నారు. జీరో అకౌంట్ లో రూ.15 లక్షలు వేస్తామన్న మోడీ రూపాయి వేయలేదన్నారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ఇప్పటివరకు ఒక్క రిక్రూట్మెంట్ కూడా చేయకపోవడం దుర్మార్గమన్నారు. కొత్త పరిశ్రమలు, కొత్తగా కొలువలు లేవన్నారు. రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. దళితులు, గిరిజనులు, మహిళల పై రోజు రోజుకు దాడులు పెరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నింటిని నిర్వీర్యం చేశాడన్నాడని అన్నారు. రైతాంగం పోరాటంతో మోడీ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయించుకున్నట్టు గుర్తు చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రాజేందర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి రాజయ్య, గుర్రం దేవేందర్ ,ప్రీతి, సిహెచ్ రజినీకాంత్ ,ఎస్ మల్లయ్య, పీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీని డీఎంహెచ్ఓ తనిఖీ

నవతెలంగాణ- ములుగు

రాయినిగూడెం పీహెచ్సీ ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం డాక్టర్ అప్పయ్య గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పీహెచ్సీలోని హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్, ఫార్మసీ, ల్యాబ్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీలో రామచంద్రపురానికి చెందిన భూక్య అనుషకు న్యూట్రిషన్ కిట్టును అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ దీపిక, ల్యాబ్ టెక్నీషియన్ సుజాత, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా జంగాలపల్లి అంగన్వాడీ సెంటర్ లో ఆర్బిఎస్కె టీం క్యాంపు ఏర్పాటు చేసి పరీక్షస్తుండగా డాక్టర్ అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేసి, పరిశీలించారు. మేకల స్వాతి రమేష్ ల కుమారుడు అక్షయ్ క్లబ్ ఫుట్ వ్యాధితో ఉండటాన్ని గుర్తించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి ఆ అబ్బాయి తల్లి ని అడిగి తెలుసుకున్నారు. ఆర్బిఎస్కె వైద్యులు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ శ్రీలత, ఫార్మసిస్ట్ మాధురి, ఏఎన్ఎం సుభాషిణి పాల్గొన్నారు.



ఫారెస్ట్ నర్సరీని సందర్శించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ఫారెస్ట్ నర్సరీని గురువారం ఎంపీడీఓ రవీంద్రనాథ్ సందర్శించారు. నర్సరీలో లభించే మొక్కలను ఫారెస్ట్ నర్సరీ ఇన్‌చార్జి వెంకట్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహదేవపూర్‌లో హరితహారం మొక్కలు నాటించే కార్యక్రమం ప్రారంభించినట్టు తెలిపారు. ఈ సంవత్సరం మండలవ్యాప్తంగా లక్ష మొక్కలు నాటుటకు ప్రతిపాదనలు సిద్ధం చేశామనిఅన్నారు. గత సంవత్సరం నాటిన మొక్కలలో చనిపోయిన వాటిని గుర్తించి వాటి స్థానంలో తిరిగి మొక్కలు నాటుతున్నామని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ కింద రోడ్డుకు ఇరుపక్కల నాటే మొక్కల్లో 1.5 మీటర్ల ఎత్తు ఉన్న మొక్కలను ఫారెస్ట్ నర్సరీ నుండి తీసుకెళ్లి రిప్లేస్మెంట్ చేస్తున్నట్టు తెలిపారు. వారం రోజుల్లోగా మొక్కల స్థానంలో రిప్లేస్మెంట్ పనులు పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ప్రతి ఇంటికి ఐదు మొక్కలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ ఏపీఓ రమేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్,తదితరులు ఉన్నారు.



పెండింగ్ బిల్స్ విడుదల చేయాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ విడుదల చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి డిమాండ్ చేశారు.గురువారం మండలంలో అన్ని పాఠశాలల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎర్నింగ్ లీవ్స్ కోసం అప్లై చేసుకుంటే నెలలు, సంవత్సరాలు మగ్గిపోతున్నాయని, ఇప్పటికీ పీఆర్సీ ఏరియర్స్ విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.జీపిఎఫ్, పార్ట్ ఫైనల్స్ లోన్స్ పెట్టుకొని కూడా నెలలు, సంవత్సరాలు ఎదురు చూడాల్సి వస్తుందని అన్నారు. ఇప్పుడు మళ్లీ పీఆర్సీ ఇవ్వాల్సిన సమయం వచ్చినా ఊసే ఎత్తడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్స్ విడుదల చేసి,పీఆర్సీ కమిటీని వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీరేశం, మండల అధ్యక్షులు సిరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి సదానందం, జిల్లా కౌన్సిలర్స్ రవీందర్, శ్రీనివాస్ లతోపాటు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

షరతులు లేకుండా పోడు భూములకు హక్కులు

రెడ్ కో చైర్మెన్ ఎరువా సతీష్‌రెడ్డి



నవతెలంగాణ- ములుగు

ముఖ్యమంత్రి కేసీఆర్ షరతులు లేకుండా పోడు భూములకు హక్కులు కల్పించారని తెలంగాణ రాష్ట్రరెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన ములుగు మండలంలోని ఎంకన్న గూడెం గ్రామపంచాయతీలో ములుగు తాహసిల్దార్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమానికి ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతితో కలిసి పాల్గొని పోడు పట్టా పాసుపుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పట్టాలు పంపిణీ చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి పట్టాభిషేకం చేశారని అన్నారు. రైతులు వారి తరతరాలు ఆ భూమిని అనుభవించే విధంగా పూర్తి హక్కులు వారికి కల్పించారని అన్నారు ఈ రైతులకు పెట్టుబడి సాయం కింద సాధారణ రైతు లాగానే 10,000 రూపాయల రైతు బంధు అందుతుందని అన్నారు. అడవి బిడ్డలకు పోడు భూములు అందిస్తూనే మరో వైపు వాతావరణ సమ్మతుల్యం దెబ్బతినకుండా అడవులను పెంచే కార్యక్రమాన్ని సైతం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నారని అన్నారు. ఎంపిడిఓ ఇక్బాల్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జడ్పిటిసి సకినాల భవాని, ఎంపీపీ శ్రీదేవి,ఆత్మా చైర్మెన్ చక్రపాణి,స్థానిక టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అప్పాజీ ఐలయ్య శ్రీరాం ప్రశాంత్, అల్లం.నారాయణ ,పోడు పట్టాల లబ్ధిదారులు తదితులున్నారు.

జవాబుదారీగా ఉండాలి

అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రెడ్ కో చైర్మన్ వై సతీష్‌రెడ్డి అన్నారు.గురువారం ఆయన వెంకటాపూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశానికి ములుగు జడ్పీ చైర్పర్సన్ బడే నాగ జ్యోతితో కలిసి హాజరయ్యారు. రెవెన్యూ పశువైద్యం, మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖల పైన ప్రగతి నివేదికలు అధికారులు తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు పూర్తిస్థాయి సమాచారం లేకుండా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటాపూర్ మండలంలో అధికారుల తీరు ఆశించిన స్థాయిలో లేదని వారి పనులు చాలా బాధాకరంగా ఉన్నాయని అన్నారు. వచ్చే సర్వసభ్య సమావేశానికి అయినా అధికారులు పూర్తి సమాచారంతో రావాలని వీలైతే మళ్లీ ఆగస్టు నెలలో సర్వసభ్య సమావేశం నిర్వహించాలని , పూర్తి సమాచారం అందించని అధికారులకు శోకాజు నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవోకు సూచించారు.

ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు

జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు. ప్రజలకు అందుబాటులో ఉంటేనే అధికారులు ప్రజల మననలు పొందుతారు. రానున్న సర్వసభ్య సమావేశాలలో ఇటువంటి సమస్యలు మళ్లీ పునరావృతం కావొద్దు. అధికారులు ప్రజాప్రతినిధులతో పరస్పర సహకారంతో పనిచేయాలి.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి బుర్ర సునీత



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బుర్ర సునీత ఆకాంక్షించారు గురువారం తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్ లో జిల్లాకు చెందిన నాలుగవ ఐదవ తరగతి బాల బాలికలు సుమారుగా 150 మంది పాల్గొన్నారు. బాల బాలికలకు వేరువేరుగా ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ వర్టికల్ జంప్ స్టాండింగ్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్, 6-10 షటిల్ రాన్, 30 మీటర్ ఫ్లయింగ్ స్టార్ట్, 800 మీటర్ రన్, మెడికల్ అండ్ ఏజ్ టెస్ట్ లనిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ .. స్పోర్ట్స్ స్కూల్ లో అడ్మిషన్ సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఇటీవల జరిగిన సీఎం కప్ ఆర్చరీ విభాగంలో జిల్లాలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఈటిలు, విద్యార్థుల తల్లితండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీని ముఖ్యమంత్రి చేసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తాం : రవికృష్ణగౌడ్

నవతెలంగాణ - ములుగు

బీసీల రాజ్యాధికార లక్ష్యమే బీసీని ముఖ్యమంత్రి చేసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ గెస్ట్ హౌస్ ఆవరణలో గురువారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. సంఘం ములుగు జిల్లా కన్వీనర్ చింత నిప్పుల బిక్షపతి ముంజల బిక్షపతి గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా రవికృష్ణగౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసి మల్లయ్య, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, కాసిందే పేట సర్పంచ్ ఎండి అహ్మద్ పాషాలు హాజరై మాట్లాడారు. బీసీలు అంటే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలకు లోకువై పోయిందని అన్నారు. బీసీలను అన్ని అగ్రకుల పార్టీలు వాడుకుంటున్నాయని తాము ఓట్ల వరకే పరిమితం అవుతున్నామని అన్నారు. ఈసారి అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ముఖ్యమంత్రిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు జంపాల చంద్రశేఖర్, ఓదెల మొండయ్య, మిట్ట సాంబయ్య గౌడ్, జంపాల ప్రభాకర్, గండె శ్రీను, గంగ్రత్ జయకర్, పొడలా ఓం ప్రకాష్, గందె మధు, గుండెబోయిన రమేష్, గందె రవీందర్, ఉజ్జల వెంకన్న, అశోక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎర్రజెండా పార్టీల పోరాట ఫలితంగానే అటవీ హక్కుల పట్టాలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు, మండల కార్యదర్శి ఎండి అమ్జద్ పాషా

నవతెలంగాణ - ములుగు

ఎర్రజెండా పార్టీల పోరాట ఫలితంగానే అటవీ హక్కుల పట్టాలు వచ్చాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మండల కార్యదర్శి ఎండి అమ్జద్ పాషా అన్నారు. ములుగు మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం బోడ రమేష్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఎండి అమ్జద్ పాషా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సీపీఐ(ఎం), ఇతర కమ్యూనిస్టు పార్టీలు, ప్రజాసంఘాల, ఎర్రజెండా పార్టీల సుదీర్ఘ పోరాట ఫలితంగా ములుగు మండలంలోని 452 పట్టాలు వచ్చాయన్నారు. 2004 లోనూ ప్రతిపక్ష పార్టీలు 64 మంది ఎంపీలు గెలవడం మూలంగా యూపీఏ 1 ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం మూలంగా అటవీ హక్కుల చట్టం వచ్చిందని అన్నారు. తద్వారా ప్రభుత్వం హక్కు పత్రాలు ఇచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎండి గఫర్ పాషా, కొర్ర రాజు, ఎం నటరాజు, లక్ష్మి జి రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీతక్కను విమర్శించే అర్హత గ్యావరి కిషోర్‌కు లేదు

ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి

నవతెలంగాణ - ములుగు

సీతక్క ను విమర్శించే స్థాయి అర్హత గ్యాదారి కిషోర్ కు లేదనీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి అన్నారు. జిల్లా కేంద్రములో గురువారం జరిగిన ములుగు మండల ఎస్సీ సెల్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి మాట్లాడుతూ టీవీ9 డిబేట్ లో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క ని కించపరుస్తూ అవహేళన చేసిన తుంగ తుర్తి ఎమ్మెల్యే గ్యాదారి కిషోర్ సీతక్క కి బేషరత్ గా క్షేమాపన చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఒక గిరిజన మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా అడ్డు అదుపు లేకుండా గ్యాదారి కిషోర్ మాట్లాడటం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వేంకటా పూర్ మండల అధ్యక్షులు మైస ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ ములుగు మండల ఉపాధ్యక్షులు ఆర్శం రఘు, నాయకులు ఓరుగంటి అనీల్,మాజీ ఎంపీటీసీ బిట్ల కొమురయ్య, బొడ రఘు తాళ్ళ పెల్లి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కారం రాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమం

నవ తెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో హరితహారం లో భాగంగా ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 163 వ జాతీయ రహదారి వెంట గురువారం పంచాయతీ కార్యదర్శి శంకర్ గతంలో చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటిస్తున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి శంకర్ నవతెలంగాణతో మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని కాస్త ముందుగా నిర్వహించాల్సి ఉండగా, వర్షం నీరు లేకపోవడం వల్ల ఆలస్యం అయిందని అన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున మొక్కలు తొందరగా పెరిగే అవకాశం ఉన్నదని అన్నారు. పంచాయతీ నర్సరీలో పెంచిన మొక్కలు మొత్తం పూర్తిస్థాయిలో నాటేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రజలకు కూడా తమ ఇళ్లలో నాటుకునేందుకు మొక్కలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆందోళన



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఖమ్మంపల్లి బ్రిడ్జి నుంచి తాడిచెర్ల ఊరచెరువు వరకు తారు రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని గురువారం మట్టి రోడ్డువద్ద గ్రామస్తులు నిరసన, ఆందోళన చేపట్టి మాట్లాడారు. మానేరు నుంచి ఉర చెరువు వరకు ఉన్న బిట్ రోడ్డును బొగ్గు తవ్వకాల్లో భాగంగా జెన్కో అధికారులు ధ్వంసం చేసిన ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. రోడ్డు ధ్వంసం చేసి బిట్ రోడ్డు వేయకుండా మట్టి రోడ్డు వేయడంతో మండల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వేయాలని పలుమార్లు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ దష్టికి సైతం తీసుకపోయిన ఫలితం లేదన్నారు. జెన్కో అధికారులు కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేయడమే కాక ఇందుకు బీఆర్ఎస్ నాయకులు వతాస్తు పలుకుతున్నారని ఆరోపించారు. రోడ్డు ధ్వంసం చేసిన అధికారులు అనుమతులు సైతం తీసుకోకపోవడమే కాకుండా రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినట్లు జెన్కో అధికారులు అసత్యపు వ్యాఖ్యలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బండి స్వామి,నాయకులు బొబ్బిలి రాజు గౌడ్,సుంకరి రాణి తోపాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-గణపురం

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, గణపురం మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్కావెంజర్ ఎంపికను ఉత్తీర్ణత ఆధారంగానే ఎంపిక చేయాలని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ డిమాండ్ చేశారు. గురువారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను కాంగ్రెస్ నాయకుల బృందం పరిశీలించింది. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్కావెంజర్ ఎంపికపై జరిగిన విషయాన్ని స్పెషల్ ఆఫీసర్ లావణ తో పాటు భూపాలపల్లి జిల్లా విద్యాధికారితో ఫోన్‌లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమిటీ ఆధారంగానే ఎంపిక జరిగిందని ఎంపిక జరిగిన అభ్యర్థి వారం రోజుల పాటు విధులు నిర్వహించిన తదుపరి ఆమెను నిలుపుదల చేసి మధ్యలోనే తొలగించడం సబబు కాదన్నారు. నిలుపుదలకు కారకులు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించాలని కేజీ టు పీజీ అమలుపరుస్తానని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల సరియైన నిధులు సమకూర్చడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సరైన వసతులు లేవని అన్నారు. ముఖ్యమంత్రి మనవడు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాల విషయమై అసంతృప్తి వ్యక్తం చేయడం ప్రభుత్వ విద్య పట్ల చేస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్. వార్డు సభ్యులు మామిండ్ల మల్లేష్ యాదవ్, గంధం ఓధాకర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జోడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లు మల్లారెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

సీపీఐ(ఎం) గ్రామ కమిటీ సభ్యుడు కొల్లు మల్లారెడ్డి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మల్లారెడ్డి స్వగృహంలో భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన మాట్లాడారు. అనేక సంవత్సరాల నుండి పార్టీలో క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతూ అహర్నిశలు పార్టీ ప్రజాసంఘాల కార్యక్రమాల్లో పాల్గొనేవాడని అన్నారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, గొంది రాజేష్, అంబాల పోషాలు, సోమ మల్లారెడ్డి, గుండు రామస్వామి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి, నాయకులు యానాల ధర్మారెడ్డి, క్యాతం సూర్యనారాయణ, రెడ్డి పురుషోత్తం రెడ్డి, ముమ్మడి ఉపేంద్ర చారి, గరుగు ఐలయ్య సత్యనారాయణ, సీతారాముడు, కొండయ్య మురళి, బుజ్జిబాబు, రామకష్ణ, అశోక్ పిట్టల, అరుణ్ సిరిపెల్లి జీవన్, తదితరులు పాల్గొన్నారు.

లాభాల వాటా, 1వ వేతన ఏరియర్స్ ఒకే దఫాలో చెల్లించాలి



నవతెలంగాణ- కోల్‌బెల్ట్

2022-23 ఆర్థిక సంవత్సరం లాభాలు 2222కోట్లలో కార్మికుల లాభాల వాటా 700 కోట్లు,11 వ వేతన ఒప్పందం ఏరియర్స్ కలిపి ఒకే దఫాలో చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు మందా నరసింహారావు డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే-6, ఏరియా ఆసుపత్రిలో భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన పిట్ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో సింగరేణి సంస్థలో లాభాలు ప్రకటించటం, లాభాల్లో కార్మికుల వాటా ప్రకటించటం, తేదీని ఒక వారంలోపు ఒకేరోజు ప్రకటించే ఆనవాయితీ వుండేదని అన్నారు. దానిని ఈసారి జూన్ 5న లాభాలు ప్రకటించి, జూన్ 9న 700 కోట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ పంచుతామని తెలియజేసి ఇప్పటివరకు చెల్లించే తేదీన ప్రకటించ లేదన్నారు. ఇప్పటికైనా లాభాలలో వాటా పేమెంట్ చేసే తేదీని వెంటనే తెలియజేయాలని అన్నారు. 11వ వేతన ఒప్పంద ఏరియర్స్ కూడా కంపెనీ పురోగతిని దష్టిలో పెట్టుకొని ఒకే దఫా పేమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాగులను సింగరేణికి కేటాయించకుండా ప్రైవేటు వారికి అప్పనంగా ధారాదత్తం చేయటం సరికాదన్నారు. సింగరేణి లోని కోయగూడెం ఓసిని ఏమాత్రం బొగ్గు తీసే అనుభవం లేని, ఒకే టెండర్ వేసిన అరబిందో ఫార్మా కంపెనీకి కేటాయించటం బీజేపీ ఏకపక్ష ధోరణికి నిదర్శనం అన్నారు. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న బొగ్గునిక్షేపాలు అండర్ గ్రౌండ్ మైన్స్, ఓపెన్ కాస్టులలో కేవలం 10 నుంచి 15 సంవత్సరాల కంటే ఎక్కువ మనుగడ కొనసాగే పరిస్థితి లేదని, కొత్త బ్లాకులను సింగరేణికి కేటాయించకపోతే ఆ తర్వాత సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతుందని అన్నారు. రాబోయే కాలంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించకపోతే హక్కులు దక్కవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అండర్ గ్రౌండ్ మైన్‌లను ఓపెన్ కాస్టులుగా మారుస్తున్న వాటిలో కూడా ప్రైవేటు వారికి ఈ బ్లాకులను బొగ్గుతో సహా అప్పజెప్పటం సరైన పద్ధతి కాదన్నారు. సింగరేణి బొగ్గు, కరెంటు డబ్బులు దాదాపు 20 వేల కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వం పరోక్షంగా బకాయి పడ్డ విషయాన్ని తెలియజేస్తూ ఆ బకాయిలు వెంటనే సింగరేణికి పేమెంట్ చేసేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెంచ ఐలయ్య కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కాశిబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నరేంద్రనగర్ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ కుంట రవికుమార్ గురువారం తెలిపారు. రెగ్యులర్ గా పాఠశాలకు వెళ్ళని వారు, అనివార్య కారణాలవల్ల చదువుకు దూరమైన వారు, గృహిణిలకు, ఉద్యోగులకు ఓపెన్ స్కూల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పదవ తరగతి అడ్మిషన్ కోసం టిసి లేదా పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఇంటర్ అడ్మిషన్ కోసం పదవ తరగతి లాంగ్ మెమో, కులం, ఆధార్, రెండు ఫొటోస్ అందజేయాలన్నారు. ఆగస్టు 10 వరకు పెనాల్టీ లేకుండా ఆగస్టు 30 వరకు పెనాల్టీతో అడ్మిషన్ రిజిస్ట్రేషన్ చేసుకొని మీసేవ కేంద్రంలో అడ్మిషన్ ఫీజు చెల్లించాలని రవికుమార్ కోరారు. మరిన్ని వివరాలకు 89192 60409, 99516 24126 (అజయ్ బాబు, అసిస్టెంట్ కోఆర్డినేటర్) ను సంప్రదించాలని కోరారు.

ట్రాన్స్ జండర్స్, దివ్యాంగునికి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాకలెక్టర్ ఆధ్వర్యంలోఆర్థిక పునరావాసపథకంలో భాగంగా ఇద్దరు ట్రాన్స్ జెండర్స్‌లకు రూ.50వేలు, దివ్యాంగునికి రూ.1.40 లక్షలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్స్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా సంక్షేమ అధికారి శారద, సిబ్బంది అరుణ, హేమలత అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్ట్
వరంగల్ రైల్వే స్టేషన్ తనిఖీల్లో పట్టుబడ్డ ముఠా



నవతెలంగాణ-మట్టెవాడ

నిషేధిత ఎండు గంజాయిని దొంగతనంగా బ్యాగుల్లో తరలిస్తున్న గంజాయి స్మగ్లింగ్ ముఠాను వరంగల్ రైల్వే స్టేషన్ లో గురువారం పోలీసులు అరెస్టు చేశారు. వరంగల్ జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన తనిఖీల్లో పట్టుబడ్డ నిందితులకు సంబంధించిన వివరాలను పోలీసులు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన షాహిన్‌షేక్(24), మహారాష్ట్ర వెస్ట్ ముంబై ప్రాంతానికి చెందిన సర్వర్ హజరత్ అలీ అన్సారీ(28)లు వరంగల్ రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్‌రెండుచింతల్ వైపు తనిఖీలు చేస్తుండగా రెండు లగేజీ బ్యాగ్‌లతో అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా వారిని పట్టుకుని పంచుల సమక్షంలోవారి వద్ద గల బ్యాగులు తనిఖీ చేయగా దానిలో 5,20,000 రూపాయల విలువగల 26 కేజీల ఎండుగంజాయి కనిపించగా పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. శ్రీకాకుళం నుండి ముంబైకి అక్రమంగా రవాణా చేస్తున్న ఈ ఎండు గంజాయిని ఆర్పీఎఫ్ ఎస్సై వెంకటేశ్వర్లు స్వాధీన పంచనామా ద్వారా స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా జీఆర్పీ సీఐ నరేష్, కేసు నమోదు చేసి నిందితుని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు పేర్కొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-ఎల్కతుర్తి

అప్పులబాధ భరించలేక రైతు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై జక్కుల పరమేష్ కథనం మేరకు మండల కేంద్రం చెందిన కొమ్మిడి సంపత్‌రెడ్డి (58) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఇద్దరు కూతుళ్ళ వివాహం చేసి సుమారు రూ.3 లక్షల వరకు అప్పులు ఉన్నాయన్నారు. అప్పుల బాధతో మద్యానికి బానిసై. ఆరోగ్యం క్షీణించడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని చనిపోయినట్లు తెలిపారు. కొడుకు శ్రావణ్‌రెడ్డి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

స్థానిక సమస్యలను పట్టించుకోని పాలకవర్గం
సీపీఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

స్థానిక సమస్యలను పాలకవర్గం పట్టిచుకోవడం లేదని సీపీఎం హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మందసంపత్ అన్నారు. గురువారం రాంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో హన్మకొండ సౌత్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకవర్గానికి ఎలక్షన్ మీద ఉన్న శ్రద్ధ స్థానిక సమస్యలపై లేదన్నారు. ప్రజాలకు కనీసం మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ సరిగలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దోమల వల్ల వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు చేపట్టే చర్యలపై మున్సిపాలిటీ అధికారులు శ్రద్ధ చూపే పరిస్థితి లేదన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అన్నారు. రోడ్లపై నీటి పైప్‌లైన్లు పగలడం వలన మున్సిపాలిటీ నీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూరగాయల ధరలు పెరిగి ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు పట్టిచుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికీ 13న వచ్చిన రేషన్‌షాప్‌ల్లో బియ్యం ఇవ్వలేని పరిస్థితి ఉంది అన్నారు. అధికారులు ఇప్పటికైనా పట్టించుకోని తగినచర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదులపై అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ-ఆత్మకూర్ (గీసుగొండ)

పంచాయతీ కార్యదర్శులు ఈ పంచాయతీ వెబ్ సైట్ లకు సంబంధించిన పలు అప్లికేషన్ లపై అవగాహన పెంపొందించుకోవాలని వరంగల్, నర్సంపేట డివిజనల్‌ల పంచాయతీ అధికారులు కీర్తి ప్రభాకర్, వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని జాతీయ ఆదర్శ గంగాదేవిపల్లి గ్రామములో జిల్లాలోని గీసుకొండ, వర్ధన్నపేట, దుగ్గొండి మండలాల పంచాయతీ కార్యదర్శులకు,ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో నిర్వహించే ప్రతి పనిని ఇకనుండి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని,పంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల న్నా రు. ప్రతి రోజు ఉదయం 8 గంటలలోపు డిఎస్ఆర్ పూర్తి చేయాలన్నారు. స్వచ్ సర్వేక్షన్ సర్వేకు సిద్ధం కావాలన్నారు.ఇంటి,ఇతర పన్నులు వసూళ్ళు, రోజు వారి కార్యక్రమాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ పై సమీక్షించారు. ఆన్‌లైన్ నమోదులపై డిపియం దివ్యప్రొజెక్టర్ ద్వారా పంచాయతీ కార్యదర్శులకు అవగాహ న కల్పించారు. ఈ కార్యక్రమములోకన్సల్టెంట్ శ్రీనివాసరావు, ఎంపీవోలు ఆడెపు ప్రభాకర్, ధనలక్ష్మి, శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఈఎంఆర్‌లో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ, జిల్లాలో ఈఎంఆర్ఎస్ఐ 102 సంస్థలో డ్రైవర్ ఉద్యోగాల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రో గ్రాం ఆఫీసర్ శివకుమార్, జిల్లా ఎక్జిగూటివ్ జి.చంద్రశేఖర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకోవాలని అనుకునే అభ్యర్థు లు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు ,ఒక జిరాక్స్ సెట్టు తీసుకోని, ఈ నెల 15న హను మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూకి ఉదయం10 నుంచి సాయంత్రం 3:00 లోపు హాజరు కావాలని తెలిపారు. ఇంకా పూర్తి వివరాలకు 91007 99258, నంబరుకు సంప్రదించవచ్చని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులై, 23 నుండి 35 ఏళ్లలోపు వయస్సు కలిగి ఉండవలెను, వ్యాలీడ్ ట్రాన్సుఫోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జ్ కలిగి కనీసం మూడు సంవత్సరాల డ్రైవింగ్ అనుభవం ఉండాలని తెలిపారు. తీసుకురావాల్సిన సర్టిఫికెట్స్ ఒరిజినల్ అండ్ 1సెట్ జిరాక్స్ ఆధార్, లైసెన్స్, ఎస్ఎస్‌సి మెమో, బయోడేటా అని తెలిపారు.

సత్యాగ్రహ మౌన దీక్షలో పద్మ

నవతెలంగాణ-పర్వతగిరి

బిజెపి కేంద్ర ప్రభుత్వం ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పై అనుసరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలకు నిరసనగా గురువారం గాంధీభవన్ లో చేపట్టిన సత్యాగ్రహ మౌన దీక్ష మౌన ఏఐసిసి నాయకులు పిసిసి నాయకులతో పర్వతగిరి మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ పాల్గొని ఆమె సంఘీభావం తెలిపారు.

నాలాలపై అక్రమ కట్టడాలు నిర్మిస్తే సహించేది లేదు
ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ / ఎన్‌జీవోస్ కాలనీ

హనుమకొండ నగర అభివృద్ధిపై రాజీపడే ప్రసక్తే లేదని నాళాలపై అక్రమ కట్టడాలు నిర్మిస్తే సహించేది లేదని ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ అన్నారు. పరువునష్టం దావాకేసులో గురువారం అదాలత్‌లోని హన్మకొండ జిల్లా కోర్టుకు హాజరై దాస్యం వాంగ్మూలం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ నాయింనగర్‌లోని పెద్ద నాలాపై చైతన్య డిగ్రీ కళాశాల యాజమాన్యం అక్రమంగా నిర్మాణం చేసిందని 2016 సెప్టెంబర్‌లో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా అక్రమంగా కట్టిన ఈ నిర్మాణాల వలన ప్రవహించే నీరు అంతా నయీమ్‌నగర్‌లో లోతట్టు ప్రాంతాలలోనీ ఇళ్లలో చేరాయని తెలిపారు. మంత్రి కేటీఆర్ వరదల కారణంగా తన పర్యటనలో భాగంగా నాలాలపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించి నీరు నాలాల గుండా ప్రవహించే విధంగా చూడాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు అందరితో కలిసి అధికారులతో నాలాల పర్యవేక్షణకు నేనే స్వయంగా వెళ్లడం జరిగిందని ఆ సమయంలో చైతన్య డిగ్రీ కాలేజ్ యజమాని పురుషోత్తం రెడ్డి ఉద్దేశపూర్వకంగా తనపై తప్పుడు ఆరోపణలు చేశారని తెలిపారు. న్యాయస్థానంపై పూర్తి నమ్మకంతో ఈ తప్పుడు ఆరోపణలపై, పురుషోత్తంరెడ్డిపై నాడు పరువు నష్టం దావా వేయడం జరిగిందని, నేడు లోక్ అదాలత్‌లో న్యాయమూర్తికి సాక్ష్యాధారాలు అందించగా ఈనెల 24న తిరిగి కోర్టుకి హాజరుకావాలని న్యాయమూర్తి సూచించినట్లు చెప్పారు.

అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారే ఇలా నా లాంటి ప్రజాప్రజాప్రతినిధుల పై తప్పుడు ఆరోపణలు చేయడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా నగరంలో నాలాలపై ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టొద్దని విజ్ఞప్తి చేశారు.

జీపీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి
సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల శిబిరాన్ని రాగుల రమేష్ సందర్శించి మద్దతు తెలుపుతూ మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నాణ్చివేత ధోరణి అవలంభిస్తుందని విమర్శించారు. తమ ప్రాణాలనుసైతం లెక్కచేయ కుండా, ప్రజల ఆరోగ్యంకోసం కష్టపడే పంచాయతీ కార్మికుల పట్ల మొండివైఖరి విడనాడాలని రమేష్ సూచించారు. జీవో 51ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు నష్టం కలిగిం చే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కారోబార్లను బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని రమేష్ డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. పంచాయతీ కార్మికులందరిని క్రమబద్ధీకరించాలని, కార్మికులకి గ్లౌజులు, సబ్బులు, చెప్పులు, నూనె ఇవ్వాలని రమేష్‌కోరారు. పంచాయతీ కార్మికులకు కేటగిరీల వారిగా రూ.15600లు, రూ.19,500లు, రూ.22,750ల వేతనాన్ని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లాఅశోక్, మండల కన్వీనర్ రమేష్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కే రవీందర్ రావు, ఎం.స్వామిరెడ్డి, నిమ్మల వెంకటేష్, ఎర్రోళ్ల సునీల్, థామస్‌రెడ్డి, గొర్రె కృష్ణాకర్ గొర్రె రమేష్ ,ఏ కుమార్, శ్రీనివాస్‌లతోపాటు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనాన్ని పెంచాలి
డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.లింగారెడ్డి



నవతెలంగాణ-వరంగల్

మధ్యాహ్న భోజనకార్మికుల గౌరవ వేతనాన్ని ప్రభుత్వం పెంచి అందించాలని డీటీఎఫ్ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి టీ.లింగారెడ్డి డిమాండ్ చేశారు.డీటీఎఫ్ సభ్యత్వంలో భాగంగా గురువారం ఖిలావరంగల్ మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. కరీమాబాద్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత మూడురోజులుగా సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్క రించాలని, ప్రతీ పాఠశాలలో సర్వీస్ పర్సన్స్ నియమించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డీటీఎఫ్ రాష్ట్రవిద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని, ఖిలా వరంగల్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలను సందర్శించి ప్రచారం చేశారు. ఈ ప్రచా రంలో భాగంగా గత అసెంబ్లీ సమావేశాల్లో మధ్యాహ్న భోజనకార్మికుల గౌరవవేతనం వెయ్యి నుండి రూ.3 వేలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ నేటికిఅమలు కాకపోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా రోజురోజుకు నిత్యావసర సరుకుల,కూరగాయల ధరలు పెరుగుతున్నప్పటికీ వంటకు అయ్యే ఖర్చు కూడా అదేరీ తిలో పెంచకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందకుండా పోతుందన్నారు. వంట రుసుము బిల్లులు అనేక మాసాలుగా మంజూరుచేయకుండా పెండింగులో పెట్టడం వలన మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల పాలవుతూ, వడ్డీలు చెల్లించలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు గురువుతున్నారన్నారు.మూడు రోజులుగా వారు సమ్మెచేస్తున్నందున పాఠశాలల్లో ఉపాధ్యాయులే వంటచేయాల్సి వస్తున్నదని,దీంతో విద్యా బోధనకు తీవ్రమైన అంతరాయం కలుగడమే కాకుండా,వంట బాధ్యతలను హెచ్ఎంలపై పెట్టడం సరికాదన్నారు. కావున వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేటట్లు చర్యలు చేపట్టాలని కోరారు.

జిల్లా అధ్యక్షులు ఎ.గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఉపాధ్యా యులను కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు పదో న్నతులను చేపట్టాలని ఉపాధ్యాయ నియామకాల కోసం టీఆర్టీని వేయాలని అదేవిధంగా ఈ కుబేర్‌లో ఉన్న ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, ఉద్యోగులకు రావలసిన మూడు డీఏ బకాయిలను చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం రెండవ వేతన సవరణ కమిషన్ ఏర్పాటుచేసి వెంటనే ఐఆర్ మధ్యంతర భతి చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఇంకా ఈ సమావేశంలో డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే.నర్సింహులు, మండల అధ్యక్షులు రాజకుమార్, ప్రధాన కార్యదర్శి వై .అశోక్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఢిల్లీ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి




నవతెలంగాణ-మట్టెవాడ

వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల పై దాడి చేసిన ఢిల్లీ స్కూల్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని, విద్య రంగ సమస్యల పరిష్కారానికి విద్యాసంస్థల బంద్‌లో అరెస్ట్ చేసిన విద్యార్థి సంఘ నాయకులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుమేరకు వరంగల్ జిల్లా కేంద్రంలోని రంగశాయిపేట ప్రాంతంలోని గవిచర్ల క్రాస్ జంక్షన్ లో గురువారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్, ఏఐఎస్‌బీ జిల్లా కన్వీనర్ రోహిత్, పిడిఎస్‌యూ అర్జున్, పిడిఎస్‌యూ శశి మాట్లాడుతూ బుధవారం జరిగిన బంద్‌లో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, హైదరాబాద్ రాష్ట్ర కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మంత్రుల నివాసంను ముట్టడికీ ప్రయత్నించిన విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసులు లాఠీచార్జి చేసి గాయపర్చాతు, బూతులు తిడుతూ, అమ్మాయిలనీ కూడా చూడకుండా లాగి బలవంతంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. విద్యార్థులపై పోలీసులు ఒక్కసారిగా పిడిగుద్దులు గుద్దుతూ దాడి చేశారని రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికి ప్రభుత్వం సక్రమంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదనీ, హస్టల్స్, గురుకులాలకు నోట్ పుస్తకాలు ఇవ్వలేదని సొంత భవనాలు లేకుండా గురుకులాలు చాలీ,చాలని సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయని

నాణ్యమైన భోజనం అందించడం లేదనీ కెజిబివిలు, మోడల్ స్కూల్స్ లో టీచర్స్ లేరనీ, రాష్ట్రంలో 24 వేల టీచర్స్ ఖాళీలు ఉన్నాయి. వాటిని భర్తీ చేయడం లేదని ఈ సంవత్సరం చాలా కళాశాలలో ల్యాబ్స్, లైబ్రరీ, అదనపు తరగతి గదులు లేక విద్యార్థులు చేరలేదు. మన ఊరు -మన బస్తీ - మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలని అడిగిన సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేశారు అదే విధంగా రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దందాను అరికట్టేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. లక్షల రూపాయలు ఫీజులు ,డోనేషన్లు పేరుతో దోచుకుంటున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం విద్యాసంఘాల నాయకులపై దాడి చేయించి ఇబ్బందులకు గురి చేసిన యాజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని తక్షణమే ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను నిషేధించి తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల్ పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎండి.పూర్‌ఖాన్, మహేష్, రంజిత్, యశ్వంత్, వంశీ, సుక్రిత్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కొండేటి పరామర్శ



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం 45వ డివిజన్ తరాలపల్లి గ్రామానికి చెందిన బక్కీ కుమారస్వామి ఇటీవల గుండెపోటుతో మరణించగా బాధ్యత కుటుంబ సభ్యులను వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కుమారస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చెన్నబోయిన శివకుమార్, అయినవోలు మండల ఓబీసీ అధ్యక్షులు వేముల ప్రభాకర్, నాయకులు వైకుంఠం, వెంకన్న, శ్రీను యాదవ్, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా మొక్కలు నాటడానికి ఏర్పాట్లు
జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

విస్తృతంగా మొక్కలు నాటడానికి ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాఅధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా పరిధిలోని మడికొండ, వడ్డేపల్లి ప్రాంతాలలో బల్దియా నిర్వహిస్తున్న నర్సరీలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెస్ట్ సిటీ మడికొండ, సూర్యకుటీర్‌లోని 7నర్సరీల్లో పర్యటించి మొక్కలను కమిషనర్ పరిశీలించారు. ఇక్కడ ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని సీహెచ్‌ఓను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ వేగంగా ఎదిగే మొక్కలను పెంచాలని, సూర్య కుటీర్ ప్రాంతంలో గల నర్సరీ కి కాంపౌండ్ వాల్ నిర్మించాలని, జీవామతం తయారీ పై ఫారెస్ట్ వారి సహకారంతో సిబ్బందికి శిక్షణను ఇప్పించాలని, ప్రతి ఇంటికి మొక్కలు అందజేసి పెంచేలా సరిపోయేలా మొక్కలనుపెంచాలని నర్సరీలో పెంచబడు మొక్కలను సంరక్షించాలని, వచ్చే ఏడాది నిర్వహించనున్న హరితహారం కార్యక్ర మానికి ఇప్పటినుండే సన్నద్ధంగా ఉండాలని, మొక్కలు ఎదగడానికి అవసరమైన నీటిని అందజేస్తూ నీడ తెరలను సంరక్షించే విధం గా చర్యలు చేప ట్టాలని, బల్దియా అవసరాల నిమిత్తం పట్టణ ప్రగతి, అవెన్యూ మీడియన్ అవసరాల కోసం మొక్క లు పెంచేలా చూడాలని కమీషనర్ అన్నారు.

భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తులు స్వీక రించిన నేపథ్యం లో బల్దియా పరిధిలోని నయీంనగర్,తెలంగాణ చౌరస్తా,ప్రశాంత్ నగర్,హంటర్ రోడ్ ఏరియాల్లో పర్యటించిన కమీషనర్ అట్టి ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ శ్రీనివాసరావు, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, డీసీపీ ప్రకాష్ రెడ్డి, టీ పీఎస్.సుమన తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ముందుకు సాగాలి : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

ఒక్కరి కోసం అందరూ అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో సహకార పరపతి సంఘాలు ఏర్పాటు చేసుకొని అందరు ఐకమత్యంతో ఉండాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలో శ్రీ భద్రకాళి మహిళా మేర కుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న పరుపతి సంఘ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా సహకారం మీకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. నా వంతు సాయంగా శాసనసభ్యులుగా నాకు వస్తున్న వేతనంలో మూడునెలల పాటు రూ.50వేలు సాయం అందిస్తానని వెంటనే 50వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మేర సంఘం నాయకులు పొడిశెట్టి అనిల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాడిశెట్టి శివశంకర్ గారు, మేర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అటెండర్ ఆలోచన... ఉపాధ్యాయుల చేయూత
నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-వేలేరు

జెడ్పిహెచెస్ వేలేరు పాఠశాలలో చదువుతున్న ఏడుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1500లు హెచ్ఎం నాగకుమారి అధ్యక్షతన ఉపాధ్యాయబృందం, సిబ్బంది గురువారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం నాగకుమారి మాట్లాడుతూ 2022 జూన్ 20న విరాళాల పెట్టెను అటెండర్ అంకుశావలి ఆలోచన, ఉపాధ్యాయుల సహకారంతో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలన్న సంకల్పంతో అమర్చామన్నారు. పూర్వ విద్యార్థులు, ప్రజలు, పాఠశాలను సందర్శించినప్పుడు సంతోషంతో వారి ఇష్టపూర్తిగా ఆర్థిక సహాయం చేయాలన్న సంకల్పం ఉన్నవారు తోచిన సహాయాన్ని పెట్టెలో వేసి పేద విద్యార్థులకు సహాయం చెస్తారన్న ఆశయంతో అమర్చామన్నారు. అట్టిపెట్టెను సంవత్సరకాలం తరువాత తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యాదినోత్సవం రోజు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, నోటు పుస్తకాల శాశ్వత దాత మాడిశెట్టి సంపత్ కుమార్ సమక్షంలో తెరువగా రూ.10500లు జమఅయ్యాయి . అట్టిమొతాన్ని పాఠశాలలో చదువుతున్న 7 గురు పేద విద్యార్థులకు వారి చదువుల నిమ్మిత్తం వారి తల్లిదండ్రుల సమక్షంలో రూ 1500లు అందజేశామన్నారు. మంచి ఆలొచన చేసిన అటెండర్ అంకుశావలిని, ఉపాధ్యాయబృందాన్ని, సిబ్బందికి అభినందలు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, తల్లితండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తుని కుటుంబానికి ఎంపీ కవిత పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండల కేంద్రానికి చెందిన వ్యాపారస్తుడు లెంకళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఇటీవల స్వర్గస్థులవగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోతు కవిత గురువారం వారి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మర్రి రంగారావు, మర్రి నారాయణరావు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, కేఎస్ఎన్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, సట్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవి బాయిల్డ్ రైస్‌మిల్లులో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



చంపక్‌హిల్స్‌లో ఉన్న దేవి బాయిల్డ్ రైస్ మిల్లులో గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఇతర అధికారులతో కలిసి తనిఖీ చేశారు. 2022-23 ఖరీఫ్‌లో, 2022-23 రబీ సీజన్‌లో దిగుబడి అయిన ప్యాడి వివరాలను పరిశీలించారు. కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజా రాణి, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి

జనసేన ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాలకుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ వెల్తూరి నగేష్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్ సరస్వతికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నగేష్ మాట్లాడారు. డివిజన్ పరిధిలో వరంగల్ టూ ఖమ్మం నేషనల్ హైవేకు రెండు వైపులా ఏర్పాటుచేసిన సాసర్ కాలువలు ప్రమాదకరంగా మారాయి, అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. 12వ వార్డులో రోడ్డు, సైడ్ కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని, మోనో కార్పస్ చెట్ల ద్వారా ప్రజలకు శ్వాసకోశ సంబం ధమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని తొలగించాలని కోరారు. తొ ర్రూరు మున్సిపాలిటీ 16 వార్డులకు విస్తరించి ఉందని ప్రజలకు తాగునీరు చాలా ఇబ్బందికరంగా ఉందని, వారంపది రోజులకోసారి నల్లాలు వస్తున్నాయని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రతిరోజు తొర్రూరు మున్సి పాలిటీ పరిధిలో ప్రజలకు తాగునీరు అందించాలని స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశించినప్పటికీ తాగునీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కావున ఈప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సరస్వతిని వారు కోరారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు పల్లెర్ల రమేష్, మండల అధ్యక్షులు కొండ్లె ఉమేష్, ఉపా ధ్యక్షులు జలకం శివ కుమార్, గాడిపెల్లి సంతోష్, డివిజన్ జనరల్ సెక్రెటరీ చింతల మధు, మండల ఉపాధ్యక్షులు గట్ల సతీష్, జనరల్ సెక్రెటరీ జక్కుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

16న నాయి ప్రతిభ పురస్కారాలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మానుకోట జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవన్ నందు ఈనెల 16న ఉదయం 10 గంటలకు పదవతరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాయి బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, ఈమధ్యకాలంలో ప్రభుత్వ, ఐటీ రంగాలలో స్థిరపడిన వారిని కూడా సన్మానిస్తున్నట్లు నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (నోపా)జిల్లా అధ్యక్షులు వై.కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం మానుకోటలో ఏర్పాటుచేసిన సమావేశంలో కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. అర్హులైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తామని, విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానిస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నాయిబ్రాహ్మణుల్లో ఉన్నతులుగా ఎదిగిన పై స్థాయి వ్యక్తులచే సన్మానించడం జరుగుతుందన్నారు. పురస్కారాలకు నాయిబ్రాహ్మణులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొలిపాక మల్లయ్య, ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్, కోశాధికారి జంపాల యాకయ్య, ప్రచార కార్యదర్శి ఆగుర్తి సురేష్, కార్యదర్శి తక్కెళ్లపల్లి వీరభద్రం, విద్య విభాగం కన్వీనర్ నేలపోగుల దుర్గయ్య, రామగిరి రామచంద్రయ్యలు పాల్గొన్నారు.

గిరిజన దర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కొత్తగూడ

నేడు మండల కేంద్రంలోని రైతువేదికలో ఐటిడిఏ పిఓ అంకిత్ ఆదేశానుసారం ఏర్పాటు చేసే గిరిజన దర్బార్‌ను కొత్తగూడ, గూడూరు, గంగారం మండలాల గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎటిడిఓ భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడ, గూడూరు, గంగారం మండలాల్లోని అన్ని శాఖల అధికారులు 14వ తేదీ నేడు(శుక్రవారం) ఉదయం 10:30 గంటల లోపు ఫిర్యాదుల కార్యక్రమానికి, గత ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికతో పాటు హాజరుకావాలని పేర్కొన్నారు. అంతేకాకుండా తమ తమశాఖ కార్యకలాపాలపై పురోగతి నివేదికను కూడా తీసుకురావాలని కోరారు.

గ్యాస్ ధరలు.. సామాన్య ప్రజల గగ్గోలు

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్




నవతెలంగాణ-నరసింహులపేట

ప్రస్తుతం చాలా ఇళ్లల్లో గ్యాస్ సిలిండర్ లేనిదే వంట కావడం లేదు. గతంలో గ్రామాల్లో ఎక్కువగా వంట కట్టెలు వాడేవారు. కాలుష్యాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో గ్యాస్ వినియోగం పట్ల ప్రజలకు ప్రభుత్వం అవగాహన కల్పించి గ్యాస్ సిలిండర్ ధరలో కొంత మొత్తం సబ్సిడీ ఇచ్చేది. కాగా ప్రస్తుతం క్రమంగా ఆ సబ్సిడీలో కోత విధించింది. అదే విధంగా సిలిండర్ ధర కూడా భారీగా పెరిగింది. దీంతో సామాన్య ప్రజలు జీవనం సాగించేది ఎలా అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కొండెక్కుతున్న గ్యాస్ ధరలు సామాన్య ప్రజల గగ్గోలు గ్యాస్ సిలిండర్ ధర నెలనెలా పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో గ్యాస్ సబ్సిడీ కింద కొంత డబ్బు 50 రూపాయలు నుండి 80 రూపాయల వరకు ప్రభుత్వం తమ బ్యాంక్ ఖాతాలో జమ చేసేదని.. ప్రస్తుతం గ్యాస్ సబ్సిడీకి కోత విధించిందని ప్రజలు చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ ధర పెంపు విషయంలో పేదల దృష్టితో ఆలోచించడం లేదని సామాన్యులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం పేదలను దష్టిలో పెట్టుకొని గ్యాస్, ఇతర నిత్యవసరాల ధరలు తగ్గించాలంటున్నారన్నారు. ఇప్పటికైనా గ్యాస్ ధరలు, నిత్వసర వస్తువులు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బండారి రాజ్ కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా చిల్పూర్ మండలం మల్కాపురం గ్రామానికి చెం దిన బండారు రాజ్‌కుమార్ నేతను నియమిస్తూ గురువారం జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్, రాష్ట్ర అధ్యక్షులు మోడ రాజాలు ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా రాజ్ కుమార్ గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ చేనేత కార్మికులు, పద్మశాలి కులస్తులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని ఆరో పించారు. చేనేత కార్మికులకు బీసీ బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు, కార్యవర్గానికి కతజ్ఞతలు తెలిపారు.

మిల్లింగ్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలి: కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లాలో రైస్ మిల్లర్లు ధాన్యం మిల్లింగ్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. గురువారం జిల్లాలోని రైస్ మిల్లర్ల యాజమాన్యంతో, సంబంధిత అధికారులతో మిల్లులలో ఉన్న ధాన్యం నిల్వలపై, మిల్లింగ్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులలో రబీలో సేకరించిన ధాన్యం ఎంత ఉన్నది, ఎంత వరకు మిల్లింగ్ పూర్తి అయిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిల్లుల యాజమాన్యాలు రోజువారీగా మిల్లింగ్‌ను వేగవంతం చేసి ఏజెన్సీలకు సరఫరా చేయాలని, తక్కువగా మిల్లింగ్ శాతం ఉన్న మిల్లులు 24 గంటలు మిల్లులు నడిచేందుకు యాజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకుని 100 శాతం పనిచేయాలని, ప్రతిరోజు ఫీల్డ్ అధికారులు మిల్లులు తనిఖీ చేసిన సందర్భంలో స్ప్రెడ్ షీట్స్‌లలో మిల్లింగ్‌ను నమోదు చేయాలని కెపాసిటీ ప్రకారం మిల్లింగ్ జరుగుతుందా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. ఏజెన్సీకి డెలివరీ రోజువారీగా మిల్లింగ్ అయినవి సరఫరా అయ్యేవిధంగా చూడాలని ఖరీఫ్ సీజన్‌లో ఇప్పుడున్న విస్తీర్ణాన్ని బట్టి 2లక్షల నుండి 2.5 లక్షల ధాన్యం సేకరణ ఉంటుంది. కావున మిల్లులలోని ధాన్యం నిలువలను పూర్తి చేసేందుకు మిల్లుల యాజమాన్యాలు మిల్లులను నడపాలని, ఖచ్చితమైన మిల్లింగ్ శాతాన్ని ఫీల్డ్ ఆఫీసర్లతో నమోదు చేపించి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందుల విషయంలో కావలసిన సపోర్ట్ అందిస్తామని కలెక్టర్ అన్నారు. అనుకున్న విధంగా 100 శాతం మిల్లింగ్ పూర్తి చేసి అన్ని జాగ్రత్తలు తీసుకుని సరుకును రవాణా చేయాలన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యు)ఎం.డేవిడ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగ్ రావు, సివిల్ సప్లయ్స్ జిల్లా మేనేజర్ కృష్ణవేణి, వివిధ మండలాల తహసీల్దార్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ యాజ మాన్యం, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి దంపతులు





నవతెలంగాణ పాలకుర్తి

అమెరికా నుండి హైదరాబాద్ వచ్చిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎయిర్‌పోర్ట్ నుండి నేరుగా, తమ సతీమణి ఉషాదయాకర్ రావుతో కలిసి గురువారం యాదగిరిగుట్టకు చేరుకొని శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా మంత్రిదయాకర్‌రావు మాట్లాడుతూ ఇల వైకుంఠపురంగా యాదాద్రి వెలిసిందని, సీఎం కెసిఆర్ కృషి వల్ల భవిష్యత్తులో గొప్ప క్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు. తిరుమలతిరుపతి, ఇంద్రకీలాద్రి తరహాలో యాదగిరిగుట్ట యాదాద్రి దేవాలయాన్ని పునర్‌నిర్మించి సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయారని, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో దేవాలయాలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. చరిత్రలో నభూతోనభవిష్యత్తు అన్న చందంగా సీఎం కేసీఆర్ యాదాద్రి దేవాలయాన్ని పునర్‌నిర్మించారని చెప్పారు. దేవాలయం మొత్తం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అద్భుతంగా ఉందని, నిర్మాణ కౌశలం, భక్తి పారవశ్యం పొంగిపొరలేవిధంగా జరిగిందని మంత్రి చెప్పారు. కెసిఆర్ సీఎంగా వచ్చిన తర్వాతే దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. సీఎం కుటుంబం బాగుండాలని, ఆయన తలపెట్టిన కార్యక్రమాలు అన్ని విజయవంతం కావాలని నరసింహస్వామిని కోరుకున్నట్లు మంత్రి చెప్పారు. మంత్రి వెంట వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటా

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ కమ్మగాని మంజుల పరమేశ్వర్ కుమారుడు అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్ రావు కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. వారి వెంట పుస్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కమ్మగాని నాగన్న గౌడ్, కమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, తదితరులు ఉన్నారు.

గిరిజనంపై బీజేపీ కక్షపూరిత వైఖరి





గిరిజన అభివృద్ధికి ఒక్క ప్రాజెక్టు లేదు..
మేడారం జాతరపై వివక్ష
ఉక్కు పరిశ్రమ ఊసే లేదు..
గిరిజన యూనివర్సిటీ గంగపాలు
నిరుద్యోగుల ఆశాదీపం గ్రంథాలయం..
పేదల ప్రాణప్రదాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రి
నెల్లికుదురు నర్సంపేటకు అంబులెన్సులు
ఎంపీ మాలోతు కవిత

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్లలో బిజెపి పాలనలో గిరిజనులకు చేకూరిన ప్రయోజనం ఏఒక్కటి లేదని గిరిజన యువత ఉపాధి కోసం కోసం ఏ ఒక్క ప్రాజెక్టు చేపట్టలేదని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. గురువారం మహబూబాబాద్ లో క్యాంపు కార్యాలయంలో కవిత నవ తెలంగాణకు తెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా ఎంపీ కవిత మాట్లాడుతూ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో ఐదు జిల్లాలలో విస్తరించిన మహబూబాబాద్ గిరిజన పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యువత, గిరిజనం, దళితులు మహిళలకు ఉపాధి చూపే ఏ ఒక్క ప్రాజెక్టు కేటాయి ంచలేదని, ప్రజల కనీస సౌకర్యాలు, కల్పనలు కూడా నిధులు కేటాయించలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు

ఊసే లేని ఉక్కు పరిశ్రమ

మెజార్టీగా 30 వేల మంది యువతకు ఉపాధి చూపే ఉక్కు పరిశ్రమ ఏర్పాట్లు అగ్రవర్ణ బిజెపి ప్రభుత్వం వివక్షపూరితంగానే నిధులు కేటాయించలేదని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లాలో 1,70,000 ఎకరాల లో విస్తరించిన ఇనుప మట్టిని వెలికి తీసి శుద్ధి చేసి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసినట్లయితే ఈప్రాంతం దేశంలోనే అగ్రగామిగా అభివృద్ధి చెందుతుందన్నారు ఉక్కు పరిశ్రమతో ప్రత్యక్షంగా 30000 మందికి పరోక్షంగా లక్షమందికి ఉపాధి లభిస్తుందని ఈప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు ఉక్కు పరిశ్రమ ఏర్పడినట్లయితే రైల్వే రోడ్డు మార్గాలు అభివృద్ధి చెందుతాయని, గిరిజనుల జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు

గిరిజన యూనివర్సిటీ గంగపాలు

గిరిజన యువతకు విద్యా ఉద్యోగ, ఉపాధి కల్పించే గిరిజన యూనివర్సిటీ ఏర్పాట్లు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని ఎంపీ మాలోతు కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీకి భూములు కేటాయించినప్పటికీ యూనివర్సిటీ మంజూరు చేయలేదన్నారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లయితే ఈప్రాంతంలో 50 శాతం ఉన్న గిరిజన యువత ప్రపంచ స్థాయిలో విద్యా ఉద్యోగ విజ్ఞాన రంగాలలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందన్నారు.

మేడారం జాతరకు జాతీయ గుర్తింపు ఏది

ఆరు రాష్ట్రాల ప్రజలు ఇలవేల్పుగా కొలిచే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించడంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందని ఎంపీ మాలోతు కవిత అన్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో జరిగే మేడారం సమ్మక్క జాతరకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, మహారాష్ట్ర, ఒరిస్సా, అస్సాం, చత్తీస్‌ఘడ్ ప్రాంతాల ప్రజలు తరలివస్తారని, మూడు నెలల పాటు జాతర జరుగుతుందన్నారు. ఈజాతరకు ప్రపంచ స్థాయి గుర్తింపు ఉందన్నారు. ఈజాతరను జాతీయ పండుగగా గుర్తించాలని, నిధులు కేటాయించాలని, జాతర ప్రాంతంలో నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

గిరిజన ప్రాంతాల్లో ఏ ఒక్క ప్రాజెక్టు లేదు

మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో విస్తరించిన గిరిజన ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏఒక్క భారీ ప్రాజెక్టు కేటాయింపుకు ప్రణాళికలు చేయలేదని నిధులు మంజూరు చేయలేదని ఎంపీ మాలోతు కవిత విమర్శించారు. పురోగతిలో ఉన్న ప్రాజెక్టులకు కూడా నిధులు ఇవ్వకుండా పెండింగ్ పెడుతున్నారన్నారు. భద్రాచలం బ్రిడ్జి నిర్మాణానికి నిధులు లేక పెండింగ్ పడిందన్నారు. కేంద్రీయ విద్యాలయ భవనాలకు నిధులు ఇవ్వడం లేదన్నారు. రాయగిరి-కొత్తగూడెం 930 జాతీయ రహదారి నిర్మాణ పనులకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క మెడికల్ ఇంజనీరింగ్ కళాశాల కూడా మంజూరు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతోనే మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలో మంజూరు అయ్యాయన్నారు. గిరిజన ఆవాసాల్లో రహదారి నిర్మాణానికి సాగునీటి ప్రాజెక్టులకు కూడా నిధులు ఇవ్వడం లేదన్నారు. కోవిడ్ సమయంలో పార్లమెంటు అభ్యర్థులకు నిధులు ఇవ్వలేదన్నారు.

గిరిజన ప్రాంత అభివృద్ధిలో తన వంతు కృషి

గిరిజన ప్రజలు అధికంగా ఉన్న పార్లమెంటు పరిధిలో అభివృద్ధి కోసం తన వంతుగా నిధులు కేటాయించానని ఎంపీ మాలోతు కవిత అన్నారు గిరిజన యువతకు విద్యా ఉపాధి విజ్ఞాన రంగాలలో అభివృద్ధి పరిచేందుకు మానుకోటలో అధునాతన గ్రంథాల ఏర్పాటు కోసం పిడిఎఫ్ నిధుల నుంచి రూ.50 లక్షలు కేటాయించాలని సింగరేణి ఎండి శ్రీధర్‌ను కలిసి రెండు కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ప్రజలకు వైద్య సౌకర్యాలు మెరుగుపరిచేందుకు మానుకోట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రూ.80 లక్షల రూపాయలు సిడిఎఫ్ నుంచి కేటాయించినట్లు తెలిపారు. నెల్లికుదురు నర్సంపేట మండలాలకు అంబులెన్సులు ఇచ్చినట్లు తెలిపారు. డోర్నకల్‌కు తన సొంత ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డోర్నకల్ మండలం మన్నెగూడ ప్రాంతాల్లో ప్రైవేట్ భాగస్వామ్యంలో మిర్చి పరిశ్రమ ఏర్పాటుకు సహకరించినట్లు తెలిపారు. తొలి విడతలో మహబూబాబాద్ కొత్తగూడెం ప్రాంతాలలో మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేయించాను. రెండవ దఫాగా ములుగు, నర్సంపేటలో మెడికల్ కళాశాల మంజూరు చేయించినట్లు తెలిపారు. మహబూబాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయించానని వచ్చే ఏడాది తరగతులను ప్రారంభిస్తామని తెలిపారు. గిరిజన ఆవాస ప్రాంతాల్లో సోలార్ లైట్లు ఏర్పాటు కోసం రూ.ఐదు కోట్ల కేటాయించినట్లు తెలిపారు. మానుకోట ప్రభుత్వాసుపత్రికి 2డిఏకో సిటీ స్కాన్ 134 పరీక్షల డయాగ్నస్టిక్ సెంటర్ మంజూరి చేయించానని త్వరలో ఎంఆర్ఐ స్కానింగ్ కూడా వస్తుందన్నారు. ప్రధానంగా మహబూబాబాద్ ప్రాంతంలో గిరిజన యువతకు ఉపాధి కల్పించేందుకు పారిశ్రామిక వాడ ఏర్పాటు కోసం సీఎంతో చర్చిస్తానన్నారు. మహబూబాబాద్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉందన్నారు. ప్రధానంగా విద్యావంతులైన గిరిజన నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల్లేక నిరుత్సాహంగా ఉన్నారని పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా సీఎం కేసీఆర్



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఇటీవల ప్రమాదవశాత్తు బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండకింది నరసింహులు కరెంట్ షాక్‌తో చనిపోవడం జరిగింది. వారికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున వారి కుటుంబ సభ్యురాలు బండకింది లావణ్యకు పార్టీ ఇన్సూరెన్స్ కింద రూ.రెండు లక్షల చెక్కును బచ్చన్నపేట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి , మండల రైతు కోఆర్డినేటర్ చల్లా శ్రీనివాసరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు భావండ్ల కష్ణంరాజుల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల కోఆప్షన్‌సభ్యులు మహమ్మద్ షబ్బీర్‌అహ్మద్, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్, బీఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, బసిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, సంతోష్‌రెడ్డి, జంగిడి సిద్ధులు, వంగపల్లి శేఖర్‌రెడ్డి, రాగిపెల్లి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.399కే 10 లక్షల భీమా

తపాల శాఖ ప్రత్యేక శిబిరం



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

భారత ప్రభుత్వ తపాలశాఖ ఆధ్వర్యంలో రూ.10 లక్షల ప్రమాద భీమా పాలసీలు చేసేందుకు పట్టణ ప్రజల కోసం ప్రత్యేకంగా పాలసీల శిబిరాన్ని గురువారం స్థానిక హెడ్‌పోస్టాఫీసులో ఏర్పాటు చేశారు. 19 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి ఒక్కరు ఈ భీమా ప్రీమియాన్ని అతి తక్కువకు రూ.399కే తీసుకునే వెసులుబాటును కల్పించినట్లు తపాలశాఖ సహాయ పర్యవేక్షకురాలు మూల రమాదేవి తెలిపారు. ఆధార్‌కార్డు, ఈ మేయిల్‌తో వ్యక్తిగతంగా హాజరై నామిని వివరాలు చెబితే పాలసీ పొందవచ్చని ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ మేనేజర్ భూక్యా జైలసింగ్, బ్రాంచ్ మేనేజర్ రాజేశ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

20న రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు

తెలంగాణ గోశాల సమైక్య అధ్యక్షుడు రాజేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 20న శ్రీసోమేశ్వర గోశాల ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించే రాష్ట్రస్థాయిలో నిర్వహించే వ్యాసరచన పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గోశాల సమైక్య అధ్యక్షుడు జి.రాజేశ్వరరావు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 20న జాతీయస్థాయి ప్లాస్టిక్ రరహిత దినోత్సవం, తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్‌అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా 8,9,10 వ తరగతి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో వ్యాసరచన పోటీలను తెలుగు భాషలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని ఎలా తగ్గించాలనే అంశంపై వ్యాసరచన పోటీ ఉంటుందన్నారు. మొత్తం బహుమతులు, సర్టిఫికెట్లను గోశాల సమైక్య ద్వారా అందిస్తామన్నారు. వివరాల కోసం సెల్ 9394005600 లో సంప్రదించాలని కోరారు.

గ్రామ సభను బహిష్కరించిన వార్డు సభ్యులు

కోరం లేక మూడవసారి వాయిదా



నవతెలంగాణ-లింగాలఘనపురం

వార్డు సభ్యుల కోరం లేకపోవడంతో గ్రామసభ వాయిదా పడిన సంఘటన గురు వారం మండలంలోని నెల్లుట్ల గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. వార్డు సభ్యులకు సర్పంచ్ చిట్ల స్వరూపరాణి కనీసం గౌరవ ఇవ్వడం లేదని, గత సమావేశంలో చేసిన తీర్మానం అమలు చేయడం లేదని, గ్రామాభివృద్ధిలో భాగంగా పనులు చేయకుండానే నిధులు దుర్వినియోగం చేస్తున్నారని వార్డు సభ్యులు గ్రామ సభను బహిష్కరించినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. నెల్లుట్ల గ్రామ పంచాయతీకి ఉత్తమ అవార్డు దక్కింది. దీంతో సర్పంచ్ నియంతగా వ్యవహరిస్తూ వార్డు సభ్యులు ఇవ్వాల్సిన కనీస మర్యాద ఇవ్వడం లేదని ఆరోపించారు. తమ వార్డు లో సమస్యలు పరిష్కరించాలని కోరితే స్పందించడం లేదు. నిధుల దుర్వినియోగం పై డిఎల్పీఓ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు దీకొండ రాజు, యాకమ్మ, రాధిక, కావ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్ల కేటాయింపులో ప్రజల సహకారం అవసరం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

డబుల్ ఇండ్లు ఇప్పిస్తామని చెప్పే ప్రలోభాలను గ్రామస్థులు నమ్మవద్దని, డబుల్ ఇండ్ల కేటాయింపులో ప్రజల సహకారం ఎంతో అవసరమని తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ అన్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామంలో డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ భాగంగా గురువారం సర్పంచ్ డాగల ఉప్పలస్వామి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో డబుల్ బెడ్ రూం పథకంలో 30ఇండ్లు మంజూరీ అయిందని, ఇందులో ఎస్సీ 16, బీసీ, మైనార్టీలకు కలిపి15 మొత్తంగా 31 లబ్ధిదారులను, మిగిలిన ఇతర సామాజిక వర్గాలకు రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో కూడా ఇంకెవరైనా అభ్యంతరాలు తమ పేరు లేకుండా లిఖిత పూర్వకంగా రాసిస్తే స్వీకరించి మరోమారు సర్వే చేపట్టి అసలైన అర్హులుగా గుర్తిస్తామన్నారు. 175 సర్వే నంబర్‌లో 1999 ఇచ్చిన పట్టాల పంపిణీలోని అర్హులైన లబ్ధిదారులను కూడా ప్రస్తుత సర్వే చేసి, డబల్ బెడ్ రూంలలో ఇండ్లు కేటాయించామని, కాగా మండల కేంద్ర సమీపంలోని స్థలం, ప్రజా పరిపాలన సౌలభ్యం కోసం భవిష్యత్తు అవసరాలను దష్టిలో పెట్టుకొని ఇచ్చే ప్రసక్తి లేదని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం తాము లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. అసలైన వారికి ఒకవేళ రాకపోతే, అర్హులైన మిగిలిన వారికి గ్రామంలో 4ఎకరాల ప్రభుత్వ భూమి కలదని అందులో మొదటి ప్రాధాన్యత కల్పించి, స్థలంతోపాటు, గృహలక్ష్మీ కింద రూ.3లక్షల సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఈక్రమంలో మరో రెండు లిస్టుల్లో 97 వరకు పేర్లు ఆర్ఐ అర్జున్ చదివి వినిపించారు. సంయమనం పాటించి తమకు సహకరించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ అర్జున్, రవీందర్, ఎంపిటిసి రజాక్, ఉపసర్పంచ్ చందు, పంచాయితీ కార్యదర్శి జేసుమణి, వార్డు సభ్యులు శ్రీధర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

63వ డివిజన్‌లో జంగా పర్యటన



నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండల పరిధిలోని 63వ డివిజన్ వివేకానంద కాలనీలో వరంగల్ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి గురువారం పర్యటించారు. కాలనీవాసుల మౌలిక సదుపాయాల, ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వివేకానందకాలనీ సమస్యల వలయంగా మారిందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అభివృద్ధిని మరిచి రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తు, స్వలాభాల కోసమే పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 63 వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, సందెల విజయ్ కుమార్, ములుకల రాజు, కాసర్ల నాగేష్ , మహిళా అధ్యక్షులు అనితారెడ్డి, మహాలక్ష్మి, వల్ప దాస్ రజనీ, దేవి, సత్యవరం మధుకర్, మరియా దాస్ తదితరులు పాల్గొన్నారు.

పేద ఆర్యవైశ్యుల కోసం కార్పొరేషన్ మెనిఫెస్టోలో పెట్టాలి



నవతెలంగాణ-మట్టెవాడ

ఆర్యవైశ్యులకు ప్రత్యేకకార్పోరేషన్ ఏర్పాటును మేనిఫెస్టోలో పెట్టాలని చైతన్య పోరాటసమితి పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుండా ప్రభాకర్‌గుప్తా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఇటీవల బీజేపీలో నూతనంగా రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, బీజేపీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన కేంద్రమంత్రివర్యులు కిషన్‌రెడ్డి కలిసి సన్మానించి ఆర్యవైశ్య కార్పొరేషన్ అంశాన్ని రానున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్పించాలని వినతిపత్రం అందజేశారు.

మహిళల రక్షణా షీ టీం లక్ష్యం : ఎస్ఐ



నవతెలంగాణ-మట్టెవాడ

మహిళల రక్షణ, భద్రత కోసమే షీ టీమ్స్ పనిచేస్తాయని షీ టీమ్స్ వరంగల్ సబ్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ అన్నారు. గురువారం వరంగల్ స్టేషన్ రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన షీ టీమ్స్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థినిలతో కలిసి చీటీ అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినుల పట్ల వేధింపులు, ఈవ్ టీజింగ్, అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను చట్ట ప్రకారం శిక్షిస్తారని తెలిపారు. వాట్సాప్, ఫేస్బుక్ తదితర సోషల్ మీడియా ప్లాట్ఫారంలపై తమ వ్యక్తిగత ఫోటోలుంచరాదని, అపరిచిత వ్యక్తులతో చాటింగులు చేయడం, ఫోటోలు షేర్ చేసుకోవడం చేయకూడదని విద్యార్థినిలకు సూచించారు. ఏమైనా సమస్యలుంటే దయల్ 100కు గాని, లేదా షీ టీం వాట్సాప్ నెంబర్ కు తెలియజేస్తే వెంటనే స్పందిస్తామన్నారు. ఫిర్యాదుదారు పేరును గోప్యంగా ఉంచుతామని అందువల్ల ఏమాత్రం సంకోచం లేకుండా సమస్యలున్నప్పుడు ఫిర్యాదు చేయాలని తెలియజేసారు. అలాగే అబ్బాయిలనుద్దేశించి మాట్లాడుతూ అమ్మాయిలను గౌరవించాలని, అసభ్యకరమైన కామెంట్లు చేస్తే పోక్సో కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు సందీప్, కుమార్, శివరామ శైలజ, కరుణ , స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ బండ్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నాగుర్ల పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని స్వాతంత్ర సమరయోధు రాలు కుడ్ల అమ్మక్క కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమ్మయ్య ఇటీవల మతి చెందగా వారి నివాసానికి వెళ్లి, బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి పరామర్శించారు. ఆపద కాలంలో అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెండా రాజేష్, లెంకల శ్రీనివాస్‌రెడ్డి, నాగుర్ల యువసేన నాయకులు లోకాటి నగేష్, వాంకే రాజు, రాకేష్, కృష్ణకాంత్, శ్రీధర్, శ్రీనివాస్, తాళ్ల రంజిత్, అశోక్, నేరెళ్ల శ్రీను, విక్రమ్, యుగేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచిత కరెంటు ఇచ్చేది కాంగ్రెస్సే

నవతెలంగాణ-చెన్నారావుపేట

దేశంలో రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చింది, ఇయ్యబోయేది కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతుల పక్షమే ఉంటుందని గ్రామ పార్టీ అధ్యక్షుడు వరంగంటి కుమారస్వామి, ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్యగౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మగ్దంపురం గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఇస్లావతు గోపినాయక్, ఇస్లావతు నరాన్, వెలదండి భారతి-మధు, గన్నోజు రవీంద్రాచారి, రాయపురి మల్లికాంబ, పల్లకొండ రమేష్, కొమ్మ బాలకొమురయ్య, కుండెలింగస్వామి, కొల మదులత-భాస్కర్, కొలరవికుమార్, అల్లి అశోక్, కొమ్మకట్టయ్య, నాంపల్లి రజిత-వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో స్వామివారి అధ్యయన ఉత్సవం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలో ఇటీవల కాలంలో ప్రతిష్ఠ చేయబడిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ఎంతో ఘనంగా స్వామివారి అధ్యయన ఉత్సవం, గణపతి పూజ సంప్రోక్షణ, రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, రుద్రహోమం పూజలను పురోహితులు అవధానుల సీతారామ శాస్త్రి, కమల్ శర్మ, కార్తీక్ శర్మ, దేవాలయ శాశ్వత దాతలు రాజ పోషకులు తాటిపెళ్లి వంశస్తుల చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గందె శ్రీనివాస్‌గుప్తా, పురంబద్రీనాథ్, గంగిశెట్టి శ్రీనివాస్, మురికి మనోహర్, రామిని చంద్ర మొగిలి, నాగేల్లి శ్రీనివాస్, కొలిపాక కష్ణ, మోడం భద్రయ్య, విజయలక్ష్మి, అరుణ, శరణ్య, నాగమణి, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 63 డివిజన్ కు చెందిన ఓదేలు రమేష్ కల్పన కుమారుడు ఓదేలు శ్రీరామ్ మరణించగా వారి కుటుంబాన్ని, 47 వ డివిజ న్ చెందిన షేక్ అజారుద్దీన్ కుమారుడు షేక్ అరణ్ మరణించగా బాధ్యత కుటుంబ సభ్యులను ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగారావు రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో 63 వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయ శ్రీ రజాలి, 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ములుకలరాజు, కాసర్ల నాగేష్, మహిళా అధ్యక్షులు అనితారెడ్డి, మహాలక్ష్మి, రజనీ, దేవి, సత్యవరం మధుకర్, మరియాదాస్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు బీమాసౌకర్యం

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని జర్నలిస్టులు అందరికీ జనరల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు వక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి తెలిపారు మండలంలోని రాంనగర్ గ్రామపంచాయతీ పరిధి మంగళపల్లిలో ఆయన గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు అక్రిడేషన్ తో సంబంధం లేకుండా మండలంలోని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికీ 10 లక్షల రూపాయల జనరల్ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియం ఇన్సూరెన్స్ సంస్థకు చెల్లిస్తామని పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్ట్ తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని ఈనెల 24 తేదీల్లోగా సమర్పించాలని కోరారు.

పీఆర్‌సీ కమిటీని వెంటనే నియమించాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన పెంపుదలకు వేతన సవరణ కమిటీ వెంటనే నియమించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్). హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెంరాజు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ వేలేరు, మల్లికుదుర్ల పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మొదటి పిఆర్‌సి గడువు జూన్ 30, 2023న ముగిసిందని జూలై 1, 2023 నుంచి రెండో పీఆర్సీ అమలు చేయాల్సి ఉన్నందున వెంటనే కమిటీని నియమించి మధ్యంతర భతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే హైకోర్టులో ఉన్న స్టేను వెకెట్ చేయించి బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు .గురుకుల, కేజీబీవీ , మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, సమగ్రశిక్షలో పనిచేస్తున్న సిఆర్పి తదితర ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధికరించాలని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ లను నియమించాలని, మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి నవీన్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ వేలేరు మండల బాధ్యులు గడ్డి శ్రీనివాస్, అశోక్ కుటుంబరావు, రాజు పాల్గొన్నారు.

సత్యాగ్రహ మౌన దీక్షలో పద్మ



నవతెలంగాణ-పర్వతగిరి

బిజెపి కేంద్ర ప్రభుత్వం ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీపై అనుసరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలకు నిరసనగా గురువారం గాంధీభవన్ లో చేపట్టిన సత్యాగ్రహ మౌన దీక్ష మౌన ఏఐసిసి నాయకులు పిసిసి నాయకులతో పర్వతగిరి మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ పాల్గొని ఆమె సంఘీభావం తెలిపారు.

ఈనెల 31న జిల్లా కలెక్టరేట్ ముట్టడి : డీహెచ్‌పీఎస్



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో ప్రథమ స్థానంలో నిలిచింది గొప్పలు చెప్పుకుంటున్నా రాష్ట్రంలో దళిత బంధువు, సంక్షేమ పథకాలు అమలులో జాప్యాన్ని నిరసిస్తూ జూలై 31న డీహెచ్‌పీఎస్ రాష్ట్ర పిలుపు ను జయప్రదం చేయాలని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం బాల సముద్రంలోని సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలియజేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన దళిత బంధు పథకాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. అర్హులైన వారినిదళిత బంధు లబ్ధిదాలను ఎంపిక చేయకుండా ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు మాత్రమే ఎంపిక చేస్తున్నారని ధ్వజమెత్తారు స్వయంగా సీఎం దళితబంధు పథకంలో అవినీతి అక్రమాలు జరిగాయని వెల్లడించినప్పటికీ కూడా ఏ ఒక్కరిపై చర్య తీసుకోకపోవడం అనేక అవమానాలకు తావిస్తుందన్నారు. గహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతీఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 58, 59 ప్రకారం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారందరికీ ఇళ్లపట్టాలు ఇవ్వాలి. ఎస్సీ కార్పొరేషన్ పెండింగ్ రుణాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను కోత పెడుతూ దళితులపై వివక్షత చూపిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులైనాసమానహక్కులు రిజర్వేషన్లు, సామాజికంగా విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థికంగా వెనుకబడి వున్న వారికి రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్రలు చేస్తుందని ఆయన అన్నారు.దళితుల ఆర్థిక, రాజకీయ శక్తిని పెంచటానికి కనీస వేతనాలు, ఉపాధి పథకాలు, భూసంస్కరణలు లాంటి అనేక సంక్షేమ చర్యల్ని, ప్రత్యేక రక్షణ చర్యలు ప్రభుత్వం చేపట్టవలసిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యం నిజమైన ప్రజాస్వామ్యంగా రూపొందటానికి రాజకీయ, సామాజిక కషి మరింత అవసరమని అన్నారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి. వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల మనోహర్, రెంటాల దేవా, సురేష్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ విద్యార్థికి బెంగుళూరు ఎంటెక్‌లో అడ్మీషన్


నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సీఎస్ఈ విద్యార్థి మారేడుకొండ జగత్‌చంద్ర బెంగుళూరులో ఐఐఎస్సీలో ఎంటెక్ సీఎస్ఈ అడ్మిషన్ పొందాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి అడ్మిషన్ పొందిన విద్యార్థిని అభినందించి మాట్లాడారు. ఇటీవల జరిగిన గేట్-2023 పరీక్షలలో భారతదేశంలోనే 250వ ర్యాంకు సాధించిన కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సీఎస్ఈ విభాగం విద్యార్థి మారేడుకొండ జగత్ చంద్రఎంటెక్ ఎమినెంట్ ఇన్‌స్టిట్యూట్ ఐఐఎస్సీ బెంగుళూరు నిర్వహించిన అడ్మిషన్ టెస్టులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అడ్మిషన్ పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ. కిట్స్ కళాశాల చైర్మెన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ ఎమ్మెల్యే, కళాశాల అడిషనల్ సెక్రటరి వొడితెల సతీష్‌బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, సిబ్బంది విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కిట్స్‌ఇంజనీరింగ్ కళాశాల రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ నిరంజన్‌రెడ్డి, కిట్స్ పీఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, పింగిళి కళాశాల లెక్చరర్లు విష్ణుమూర్తి, అరుణ, డీన్లు, బోధనబోదనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కూలిన టీఎస్ఆర్‌జేసీ ప్రహరి గోడ - రక్షణ లేక భయాందోళనలో బాలికలు





నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డులోని తెలంగాణ బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రహరి గోడ కూలడంతో సంబందిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోని వివిద ప్రాంతాలకు చెందిన సుమారు 500 మందికిపైగా బాలికలు ఇంటర్ చదువుతున్నారు. అయితే ఎదిగిన ఆడపిల్లలంటే చులకనగా చూసే సమాజంలో రక్షణలేని గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థినీల పరిస్థితిని చూసి స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. వివిద ప్రాంతాల నుంచి కళాశాలలో చదువుకునే విద్యార్థినీలకు కనీస సౌకర్యాలతో పాటు రక్షణ కల్పించాల్సిన పాలకులు, జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాలికల గురుకుల కళాశాల పరిసర ప్రాంతాలు నిత్యం ఆకతాయిల రద్దీ కనిపిస్తుండడంతో బాలికలకు ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనన్న ఆవేదనతో ఇటు తల్లిదండ్రులు కంటి మీద కునుకులేకుండా మదనపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాలికలకు ఎటువంటి ప్రమాదం కలుగకుండా టీఎస్ఆర్‌జేసీ హసన్‌పర్తి కళాశాల ప్రహరిగోడ నిర్మాణం చేపట్టేందుకు తక్షణ చర్యలు తీసులకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థిసంఘాలు, స్థానికులు కోరుతున్నారు. ఈ విష యంపై సంబంధిత అధికారులు, పాలకులు ఏవిధంగాస్పందిస్తారో వేచి చూడాల్సిందే....

నాగూర్లకే ఉద్యమకారుల మద్దతు

ఉద్యమ కారులను అణిచి వేస్తున్న ఎమ్మెల్యే చల్లా..



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అణిచి వేస్తున్నారని జిల్లా ఉద్యమకారుల సంఘం నేతలు మహమ్మద్ బాబుమియా (చిరు),సందెల సునీల్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం ముందుండి ఉద్యమాన్ని నడిపించిన నాగూర్ల వెంకటేశ్వర్లకే పరకాల ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యలు తెలిసిన వ్యక్తి నిరుపేదలకు,రైతులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్న నాగూర్ల వెంకటేశ్వర్లకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కేవలం టిడిపి నుంచి వచ్చిన వారికే పదవులను కట్టబెడుతున్నారని ఆరోపించారు. గతఎన్నికల్లో ఉద్యమకారుల అందరం కలిసి ఎమ్మెల్యే చల్లధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే మాకు పదవులు ఇవ్వకుండా అణచివేస్తున్నారని వారు ఆరోపించారు. అసలు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంతమంది ఉద్యమకారులకు సర్పంచులు ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పదవులు అందించారో తెలపాలని బాబుమియా, సునీల్ ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో నా గూర్ల వెంకటేశ్వరరావు గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు సందేల సునీల్, గుర్రం రఘు,దామెర అధ్యక్షులు అంకటి రవి ఎర్రన్న,దొంకదువ రాజయ్య, కరివేద సాంబార్ రెడ్డి, వడ్డేపల్లి నర్సయ్య,కౌడగాని శంకర్ రావు, పోశాల సతీ ష్, నూనెల స్వాతి,మోతే రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల నాయకులపై దాడిని ఖండించండి



నవతెలంగాణ-నర్సంపేట

విద్యార్థి నాయకులపై దాడిని ఖండించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైస గణేష్ కోరారు. శుక్రవారం వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు నర్సంపేట పట్టణంలో నిరసన చేపట్టారు..ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమంలో నాయకులు మంత్రుల నివాస సముదాయాలను ముట్టడికి ప్రయత్నించగా పోలీసులులాఠీచార్జి చేసి గాయపర్చి అమానుష చర్యలకు పాల్పడ్డారనన్నారు. బూతులు తిడుతూ అమ్మాయిలను కూడా లాగి బలవంతంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమైన్నారు. విద్యార్థులపై పోలీసులు పిడిగుద్దులు గుద్దుతూ దాడి చేయడం గర్హనీయమన్నారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం సక్రమంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదన్నారు. హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఇవ్వలేదన్నారు. సొంత భవనాలు లేకుండా గురుకులాలు చాలి,చాలని సౌకర్యాలతో అద్దె భవనాల్లో ఇక్కట్ల పాలైతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనం అందించడం లేదు కేజీబీవీ, మోడల్ స్కూల్స్‌లో ఉపాధ్యాయుల లేరన్నారు. ఇలాంటి సమస్యలపై ఆందోళన చేపడుతున్న విద్యార్థి సంఘాల నాయకులను హైదరాబాద్‌లో అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే నాయకులను విడుదల చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యల మోహన్, రజిత, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు

గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ







నవతెలంగాణ-హసన్‌పర్తి

జులై 6తేదీ నుండి సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల శిబిరాన్ని రాగుల రమేష్ సందర్శించి మద్దతు తెలిపారు. ఎనిమిదో రోజు పంచాయతీ కార్మికులు కళ్లకు నల్ల గుడ్డలు కట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇచ్చే దానిలో రాష్ట్ర ప్రభుత్వము నాన్చివేత సాచివేత ధోరణి అవలంబిస్తుందని విమర్శించారు. తమపాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం కష్టపడే పంచాయతీ కార్మికుల పట్ల మొండి వైఖరి విడనాడాలన్నారు. జీవో 51ని రద్దు చేయాలనిడిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు నష్టం కలిగించే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కారోబార్లను, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. పంచాయతీ కార్మికులందరిని క్రమబద్దీకరించాలని, కార్మికులకి గ్లౌజులు, సబ్బులు, చెప్పులు, నూనె ఇవ్వాలన్నారు.

పంచాయతీ కార్మికులకు కేటగిరీల వారిగా రూ.15600లు, రూ.19,500లు, రూ.22,750ల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పుల్ల అశోక్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు చాతల్ల సదానందం, రమేష్, బొక్క సాంబయ్య, రేణుక, లక్ష్మి, రాజమ్మలతో పాటు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలిపిన బీజేపీ నేతలు

తెలంగాణ గ్రామపంచాయతి రాష్ట్ర జెఏసి వర్కర్స్ ఎంప్లాయీస్ కారోబర్స్, బిల్ కలెక్టర్స్, వాటర్మెన్స్, డ్రైవర్స్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి ఎంపిడివో కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో భాజపా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, వరంగల్ జిల్లా అద్యక్షులు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివకుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట బీజేవైఎం హనుమకొండ జిల్లా ప్రదాన కార్యదర్శి తాళ్ల శ్యాం సుందర్, మహిళా మోర్చ హనుమకొండ జిల్లా కార్యదర్శి గరిగె మాదవి, ఆలేటి సత్యప్రకాష్, బోడసారంగపాణి, ఉప్పుల సురేందర్, దాది మదుసుదన్, శ్రీరామోజు వేణుచారి, నంద రవితేజ, గూడూరి రమేష్ తదితరులున్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి : వేల్పుల సారంగపాణి

నడికుడ : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పిఆర్సి జీవో 60 ప్రకారం రూ.19వేల కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియూ హనుమ కొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి జరుగుతున్న నిరవధిక సమ్మె ఎడవ రోజుకు చేరుకున్న సందర్భంగా బుధవారం నడికుడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సమ్మె శిబిరాన్ని సందర్శించిన అనంతరం సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే కనీస వేతనం అమలు చేయాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీరాజ్ కమిషనర్, కలెక్టర్, డిపిఓ, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, సర్పంచులకు వినతి పత్రాలు ఇచ్చిన ప్రభుత్వం స్పందించలేదు కాబట్టే ఈనెల 6 నుండి సమ్మెలోకి వెళ్లామని అన్నారు. కార్మిక సమస్యలు పరిష్కరించకుండా అధికారులు అదిరించి బెదిరించి సమ్మెను విచ్చిన్నం చేయాలని చూస్తే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోటీ కార్మికులను పెడితే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వానికి కార్మికుల మీద ఏమాత్రం ఉన్న జేఏసీ రాష్ట్ర కమిటీ తోటి చర్చలు జరిపి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమ్మెను మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న, నడికుడ మండల జెఏసి అధ్యక్షులు పర్శ భాస్కర్, బోగం రమేష్, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి నాగరాజు, శంకర్, సలదారుడు బండి సాంబయ్య, యూనియన్ మండల నాయకులు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

కమలాపూర్ : మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని జీపి కార్మికుల సంఘం మండల అధ్యక్షులు ఐలయ్య అన్నారు. గురువారం జీపి కార్మికుల 8వ రోజుల సమ్మెలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికులకు పనిచేస్తున్న పర్మినెంట్ చేయకపోవడం బాధాకరమని అన్నారు. జీవో 60 ప్రకారం స్వీపర్లకు 15,600 వేతనం చెల్లించాలని అన్నారు. ప్రమాదం జరిగి మరణించిన కార్మికు కుటుంబానికి 10 లక్షలు నష్టపరిగారాన్ని ప్రభుత్వం చెల్లించాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా, వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీపి కార్మిక మండల ఉపాధ్యక్షులు జి రమేష్ ప్రధాన కార్యదర్శి రాజయ్య, స్వామి, నగేష్, రవీందర్, బాబు ,భాస్కర్, రాజు, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి : బొంపెల్లి

పర్వతగిరి : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ లను, సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు డిమాండ్ చేశారు.మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఎనిమిదవ రోజు సమ్మెకు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు గురువారం దీక్షా శిబిరాన్ని సందర్శించి తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. నూతనంగా మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టి సిబ్బందికి మరిన్ని ఇబ్బందులు తలపెట్టారని వాపోయారు. గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, స్థానికుడైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సైతం సిబ్బంది సమస్యలను విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 50వేల మంది గ్రామపంచాయతీ సిబ్బందికి కనీస వేతనం 20000 చెల్లించాలని, కార్మికుడు మరణిస్తే వారి కుటుంబంలోని ఒకరికి బేషరతుగా ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెత్తమయంగా మారిన గ్రామాలు

ఖానాపురం : గ్రామపంచాయతీ సిబ్బంది హక్కుల పోరాటానికై సమ్మె బాట పట్టడంతో గ్రామాలన్ని చెత్త మయంగా మారాయని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా 8వ రోజు గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెలో భాగంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం.51ను రద్దు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మండవ ప్రసాద్, మంగళవారిపేట ఎంపీటీసీ మూడు పూల్ సింగ్, మండ ల బీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్, శాఖమూరి ముఖేష్ చౌదరి, ఖానాపూర్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు, ఖానాపూర్ మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, బుధరావు పేట యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోడెం ఎల్లగౌడ్, మంగళ వారి పేట. నాజీ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు. బొమ్మగాని నవీన్, నునవత్ మోహన్, మండల ఉపాధ్యక్షుడు మారబోయిన రాములు,నాగరాజు, మేకల లింగయ్య.. ప్రశాంత్ మురళి, మహేష్,శంకర్,శివ తదితరులు. పాల్గొన్నారు.

టీడీపీ పార్లమెంట్ కార్యదర్శిగా కందుకూరి నరేష్

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి గా ఆత్మకూరు మండలం కామారం గ్రామానికి చెందిన కందుకూరి నరేష్ ని నియమిస్తూ ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నియామక పత్రం అందజేసారు. అనంతరం వరంగల్ పార్లమెంట్ కార్యదర్శిగా నరేష్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పరకాల నియోజకవర్గం ఇంచార్జి గన్నోజు శ్రీనివాసచారి గారికి కతజ్ఞతలు తెలియజేసారు. తెలుగుదేశం పార్టీ పట్ల సిద్ధాంతంపట్ల చూపెట్టిన అంకితభావం, క్రమశిక్షణకు దక్కిన గుర్తింపు గా భావిస్తున్నట్లు తెలిపారు . ఈ నియామకాన్ని ప్రోత్సాహంగా, బలంగా తీసుకొని పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకొని పోయి, ప్రజల అభిమానాన్ని పొంది తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా మహిళ శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ కార్యాలయంలో మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ డీహెచ్ఈడబ్ల్యు నందు ఒప్పంద ప్రాతిపదికన అకౌంటెంట్ అసిస్టెంట్ (1) ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ తెలిపారు. 2025 మార్చి మాసం వరకు పనిచేయాల్సి ఉంటుందని అకౌంట్స్ ఒక సబ్జెక్ట్‌గా డిగ్రీ/ డిప్లొమా ఉత్తీర్ణులై,ఏదేని ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలో మూడు సంవత్సరాల అనుభవం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన అభ్యర్థికి నెలకు రూ.20వేల చొప్పున వేతనం ఉంటుందని, సంబంధిత దరఖాస్తు ఫారం కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, అర్హత, అనుభవం, సంబంధిత దరఖా స్తులను ఈనెల 20 సాయంత్రం 5 గంటల వరకు హనుమకొండ కలెక్టరేట్‌లోని జీ1, జీ2 బ్లాక్స్ అందజేయాలన్నారు.

హుందాయ్ ఎక్స్‌టర్ కారు ప్రదర్శన



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రముఖ హుందాయ్ కంపెనీ నూతనంగా తీసుకువచ్చిన హుందాయ్ ఎక్టర్ కారులో అనేక ఫీచర్స్ నుండి వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది అని హనుమకొండ జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పురుషోత్తం తెలిపారు. ప్రముఖ కార్ల కంపెనీ హుందాయ్ నూతనంగా తీసుకొచ్చిన హుందాయ్ ఎక్స్ టర్ కారును హనుమకొండ జిల్లా భీమారం షోరూంలో హనుమకొండ జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పి.పురుషోత్తం ప్రారంభించారు.ఈ సందర్భంగా భీమారం షోరూం సేల్స్ మేనేజర్ నాగేందర్ మాట్లాడుతూ హుందాయ్ కంపెనీలో నూతనంగా తీసుకొచ్చిన హుందాయి ఎక్స్‌టర్ కారును దేశవ్యాప్తంగా ఈనెల 10న ప్రారంభించగా భీమారంషోరూమ్‌లో డిటిసి గురువారం ప్రారంభించారు అని తెలిపారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎక్స్‌టర్ కారులో అనేక ఫీచర్లు ఉన్నాయని ఆయన తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలు ఒకసారి షోరూంను విజిట్ చేసి కారు ట్రయల్ డ్రైవ్ చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, గాంధీ,కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా హరిప్రసాద్

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికిచెందిన పెండ్యాల హరిప్రసాద్ మేరు ని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అవకాశమిచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ, కృషి చేసిన దాడి మల్లయ్య, వడ్లకొండ వేణుగోపాల్ , తాళ్ల సంపత్ కుమార్ , బొమ్మ నాగరాజు, డ్యాగల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్ కు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నె రవీందర్, గూడూరు బాలాజీ, ఓడపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ

ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్



నవతెలంగాణ-హసన్‌పర్తి

మానవ సేవే మాధవ సేవ అని ఇతరులకు సేవ చేయడంలోనే నిజమైన ఆత్మ సంతృప్తి పొందవచ్చని ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్ అన్నారు. ఆత్మ చైర్మెన్ చంద్రమోహన్ పుట్టిన రోజును పురస్కరించుకొని నగరంలోని అతిథి మానసిక వికలాంగుల ఆశ్రమములో అన్నదానంతో పాటు పిల్లలకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఎంతో విలువైన సమయాన్ని తమ కుటుంబ సభ్యుల కోసం వ్యాపార, రాజకీయ లబ్దికోసం కేటాయిస్తుంటారని కేవలం పుట్టిన రోజున కానిఇతర శుభకార్యాలకు ఖర్చు చేస్తూ ఉంటారని అలాంటి సమయంలో నిరుపేద, వృద్ధ, వికలాంగుల కోసం కేటాయించి వారి కండ్లల్లో ఆనందాన్ని చూడగలిగితే అంతకంటే గొప్ప జీవితం మరొకటి ఉండదన్నారు. ప్రతి ఒక్కరు ఎదో సందర్భంలో ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారికి అండగా ఉంటూ తమకు తోచిన సహాయాన్ని అందజేసి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. కందుకూరి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాడి గణపతిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వీసం కరుణాకర్ రెడ్డి, దేవస్థాన డైరెక్టర్ కాల్వ శ్రీనివాసు, మాజీ డైరెక్టర్‌లు మాటేటి కుమారస్వామి, ఉచిత సుధాకర్, గొర్రె చిన్న రమేష్, పప్పుల కుమార స్వామి, ఎలుకరాజ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు గరిగె మురళీ, పోతరాజు ప్రభాకర్, వేల్పుల రమేష్, జన్ను కిషన్, తోట కష్ణమూర్తి, మేకల శోభన్, మేకల రమేష్, తలకొక్కుల మల్లయ్య, శీలం జయప్రకాష్, గడిపి రాకేష్, గుండవేణి మురళీకష్ణ, పిట్టల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట


మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి, ఎంపీసీ గ్రూపులో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుభాషిని దేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి బైపిసి ,ఎంపీసీ ఫస్ట్ ఇయర్ చదువుకోడానికి ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 14 లోగా కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ప్రాంతీయ అధికారికి దరఖాస్తులు అందజేయాలని ప్రిన్సిపాల్ సుభాషిణిదేవి తెలిపారు.

మృతుల కుటుంబాలకు జీఎస్ఆర్ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన తాళ్ల ఓదమ్మ, పత్తిపాకకు చెందిన బూర సాంబయ్య, కొప్పుల గ్రామానికి చెందిన గుండారపు రాజక్క, తడక కొమరయ్య అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల మరణించారు. గురువారం బాధిత కుటుంబాలను టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావు సందర్శించి మృతుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆయన వెంటపార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు కుక్కల బిక్షపతి, ఎండి వలి హైదర్, తదితరులు పాల్గొన్నారు.

నేరుగా వెదజల్లు పద్ధతి వరిసాగులో లాభదాయకం



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

వరిపంట సాగులో రైతులు నేరుగా వెదజల్లు పద్ధతిని అవలంబిస్తే పంటసాగులో, పంటదిగుబడిలో లాభాదాయకమైన ఫలితాలుంటాయని మండల వ్యవసాయ అధికారి నాగరాజు అన్నారు. గురువారం మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామానికి చెందిన రైతు తిప్పని సుదాకర్ 4 ఏకరాలలో వరి విత్తనాలను వెదజల్లు పద్ధతిలో సాగుపై రైతులకు అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరిసాగు-నేరుగా వెదజల్లుటలో విత్తనం ఖర్చు, కూలీల, నాట్ల ఖర్చు తగ్గి 10 రోజులు ముందుగా వస్తుందన్నారు.

యజమాన్య పద్ధతులు నేరుగా వెదజల్లు పద్ధతిలో కలుపు మందులు సరైన సమయంలో వాడాలని, విత్తనాలు చల్లిన మూడు నుంచి 5 రోజులలో పైరజా సల్ఫ్యూరాన్ ఇథైల్ కలుపు మందును ఏకరాకు 80 గ్రాములు వాడుకొని, గడ్డిజాతి, తుంగ కలుపును నివారించవచ్చన్నారు. విత్తిన 25 రోజుల సమయంలో అజిమ్ సల్ఫ్యూరాన్ ఏకారాకు 28 గ్రాములు వాడుకొని గడ్డి జాతి, తుంగ, వెడల్పాకు వంటి మూడు రకాల కలుపును నివారించవచ్చన్నారు. అలాగే వరిలో కలుపు మందు నివారణపై అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్ కుమార్, రైతులు సుధాకర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పఠనోత్సహం పఠన సామర్థ్యాలను సవరిస్తుందా

విద్యార్థులలో లోపిస్తున్న పఠన సామర్థ్యం
తప్పు లేకుండా రాయడం ఇంకెప్పుడు
ఉన్నత పాఠశాల విద్యార్థులలో ఇదే తీరు

నవతెలంగాణ-వరంగల్

విద్యార్థుల విద్యకు మూలాధారమైన చూసుకుం టూ చదవడం చూడకుండా రాయడం అనే అంశం విద్యాభ్యాసనంలో కీలకంగా మారుతున్నందున ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ విద్యార్థులకు పుస్తక పఠనోత్సవం కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల యాజమాన్యాలలో జూలై నెల 31 వరకు నిర్వ హిస్తుండటం ఒక విశేషం అయితే గడిచిన నాలుగేళ్లలో కరోనా కాలంతో విద్యార్థులలో కొంత విద్యా సామర్థ్యాలు గననీయంగా తగ్గిపోయాయని అనిపించడం ఒక ఎత్తు అయితే విద్యార్థుల్లో చూడకుండా రాయడం చూసుకుంటూ చదవడం అనే అంశంలో చాలా పాఠశాల యాజమాన్యాలలో భాషా విషయాలలో విద్యార్థులు కొంత వెనుకబాటు పడుతుండటం గమనార్హం.నిజానికి ప్రాథమిక పాఠశాల దశలోనే విద్యార్థులకు అక్షరాభ్యాసం చదవడం రాయడం రావాల్సి ఉన్నప్పటికీ కొంత మంది విద్యార్థులు ఆయా విద్యా సామర్థ్యాలలో వెనుకబడిపోవడం సర్వసాధారణమై పోతుందని, కారణాలు ఏమైనా అలాంటి విద్యార్థులు ప్రాథమికోన్నత, ఉన్నత విద్యలోకి వెళ్ళినప్పుడు విద్యలో రాణించలేక పోతున్నారనే భిన్నమైన అభిప్రాయా లు విశ్లేషకుల్లో లేకపోలేదు. ఇలాంటి సందర్భాల్లో ఉన్నత విద్యా వ్యవస్థ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం కన్నా రచన సామర్థ్యం చూడకుండా రాయడం చూసుకుంటూ చదవడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఉన్నత విద్యా వ్యవస్థతోపాటు ఆపై చదువులో కూడా అన్ని మాధ్యమాల్లో విద్యార్థులు చదువుకోవడం చూడకుండారాయడం పరీక్షల విషయంలో తప్పనిసరే ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి నుండి హిందీ విద్యా విధానం ప్రారంభిస్తున్నప్పటికీ తెలుగు, ఆంగ్లం లాంటి బోధన ప్రాథమిక స్థాయి నుండే ప్రభుత్వ పాఠశాలలో ఉంటుంది ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల పూర్తి అభ్యసన సామర్థ్యాలను పక్కన పెడితే ప్రతి ఒక్కరికి కూడా చదవడం, రాయడం అనేది రాక పోతే ఉన్నత అభ్యసనానికి అవరోధా లుగా మారుతున్నాయని ప్రభుత్వం భావించిఉండవచ్చు, అందుకే నిర్దిష్టమైన అత్యంత ఆవ శ్యకతమైనటువంటి పఠణభ్యాసానికి ప్రత్యేకమైన కార్యక్రమాన్ని రూపొందించడం ఇప్పటికైనా విద్యా వ్యవస్థను సమోన్నతమైన మార్గంలో విద్యార్థుల సామర్థ్యాలకు మూలాధారమైన పఠణ సామర్థ్యంతో పాటు చూడకుండా రాయడం కూడా అత్యంత ప్రధానమైన దేనని ప్రభుత్వం గుర్తించి విద్యా వ్యవ స్థలో ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఇలాంటి కార్యక్రమాలను రూపొందించి ఉండవచ్చు. ప్రభు త్వం సదుద్దేశంతో చేపట్టిన పఠణోత్సవం రాసే క్రమాన్ని కూడా వద్ధిపరుస్తుందని ఆశిస్తున్నప్పటికీ చాల మందిలో చూడకుండా రాయడంలో చాలా తప్పులు దొర్లుతుండటం విద్యార్థుల్లో ఉంటుంది పఠణోత్సవంలో చూడకుండా రాయడంఅనే అంశాన్ని కూడా ప్రత్యేకంగా అనుసంధానం చేస్తే విద్యార్థుల్లో చూసుకుంటా చదవడంతో పాటు



నిజజీవితంలో మాత భాషాతో సహా ఆయా భాష ల్లో రాయడం, చదవడం రావడం అనేది చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది కొందరు ఉన్నత చదువులు చదివినా చదవకపోయినా ఉన్నతమైన స్థాయిలో ఉన్నప్పుడు ప్రధానంగా విజ్ఞానంతో పాటు చదవడం రాయడం అనేది మూలాధారం చదవడం, రాయడం రాకుంటే పరిజ్ఞాన వ్యవస్థ కూడా పూర్తిస్థాయిలో భవిష్యత్ తరాలకు అందిం చలేరు ఈ క్రమంలో విద్యా శాఖ గతం నుండి కూడా విద్యార్థుల పుస్తక పఠణం పైన ఉపాధ్యాయ ల సహకారంతో విద్యార్థులను సన్నద్ధులను చేస్తు న్నప్పటికీ వేగం, కచ్చితత్వము అనేవిధంగా రాయడం, చదవడం ఉంటేనే విద్యార్థులు తమ అభ్యసన స్థాయిని ఆలోచనకు పదునుపెట్టి పోటీ పరీక్షల్లో తెలిసిన భాషలో పరిపూర్ణమైనటువంటి ఆలోచన అవగాహన ధోరణి పెంచుకోవడం తద్వా రా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడం కొంతైనా సులభతరం అవుతుందనే వాదనలు పలువురిలో లేకపోలేదు. పఠనంతో పాటు విద్యా ర్థులకు సమాంతరంగా చూడకుండా తప్పులు పోకుండా రాయడం ఒకే కాలంలో నేర్చుకునే విధంగా కార్యక్రమ సన్నద్ధతను విద్యార్థులకు శిక్షణ ఇచ్చినప్పుడే చదవడం రాయడం అని లక్ష్యం విద్యార్థుల్లో పరిపూర్ణమవుతుందేమో.

ప్రధానంగా ప్రభుత్వ బడుల్లో చూసుకుంటా చదవడం చూడకుండా రాయడం లాంటి సామర్థ్యం ఉన్న విద్యార్థులు సామర్థ్యం లేని విద్యార్థులు ఇప్పటికి ఉన్నప్పటికీ ప్రాథమిక స్థాయిలోనే ఆ సామర్థ్యాలను పూర్తిచేసుకోకనే హాజరుశాతంతో పైతరగతులకు పంపించే విధానం అమలులో ఉ న్నందున విద్యార్థులు ఉన్నత చదువులకు వచ్చిన చూసుకుంటూ చదవడం, చూడ కుండా రాయడం అనేది ప్రధాన సమస్యగా మారుతుందని అభిప్రాయపడే వారు లేకపోలేదు. విద్యాబోధనలో వస్తున్న మార్పులు కనుగుణంగా సాంకేతితో కూడిన టువంటి విద్యాబోధనను పాఠశాలలో నిర్వహిస్తున్నప్పటికీ విద్యార్థుల్లో పదాలను ధారాళంగా చదవడం చూడకుండా రాయడంఅనేది ఇప్పటికీ సమస్యగానే మిగులుతుంది చాలావరకు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత స్థాయి విద్య లో కూడా కొంతవరకు విద్యార్థులు సామర్థ్యాలను కలిగి ఉన్నప్పటికీ చదవడం రాయడంలో కొంత ఇబ్బం దిగానే ఉంటున్నారు. మాతృభాషలోసైతం చూడకుండా చదువలేని తప్పులు పోకుండా రాయలేని పరిస్థితులు తరచుగా ఉంటున్నాయి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలు కనీసం చూసు కుంటూ చదవగలడం చూడకుండా రాయడం సామర్థ్యాలను కలిగి ఉంటే భవిష్యత్తు ఉన్నత స్థాయి విద్యల్లో మంచి ఫలితాలు భావ వ్యక్తీకరణ రచన విధానం సరైన రీతిలో ఉంటుందేమో.

గతంలో విద్యాబోధనలో సాంకేతికత అభివద్ధి జరుగక ముందు విద్యార్థులను పదాలను పదే పదే పలికించడం చూచిరాత డిక్టేషన్ చూడకుండా రాయడం లాంటి వాటిని పాఠశాలలో తప్పనిసరి చేసేవారు.దాంతో విద్యార్థులు పఠణ సామర్థ్యం చూడకుండా రాయడానికి తోడ్పడేది..ఏ భాష అయినా చదవగలడం భాషను చూడకుండా రాయగలగడం అనేది చాలా ముఖ్యం.పాత విధానంలో విద్యార్థులు డిక్టేషన్ ను కచ్చితంగా అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు అమలు చేసేవారు విద్యలోఆధునికత అనేది విద్య ను సులభతరం చేస్తూనే విద్యార్థులనువ కృత్రిమంగా ఆధార పడే విధంగా చేసింది ఏదిఏమైనా ప్రధానంగా విద్యార్థికి చదవడం రాయడం లాంటి సామర్థ్యాలను రావడానికి ప్రత్యేకంగా ఉపాధ్యా యులు బాధ్యతగా తీసుకుంటే తప్ప భాషా సామర్థ్యాలు విద్యార్థుల్లో పటిష్టంగా ఉండగలు గుతాయేమో వేచి చూడాల్సిందే.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒరగబెట్టిందేమి లేదు : వీహెచ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడుగుబలహీన వర్గాలకు ఒరగబెట్టింది ఏమి లేదని, కేసిఆర్ ఎన్నికల్లో హామీలో ముస్లిం మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ కలిపిస్తానని హామీ ఇచ్చిండు. ఇచ్చిన హామీ ఇవ్వకపోగా గతంలోకాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు కల్పించిన 4శాతం రిజర్వేషన్ కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం తొలగించాలని చూస్తుందని పీసీసీ మాజీ అధ్యక్షుడు వీ.హనుమంతరావు అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య నాయకులు మరియు ఒబిసి జిల్లా కార్యవర్గంతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వి.హన్మంతరావు హాజరై ప్రసంగించి దిశా నిర్దేశం చేసారు.

అనంతరం పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హన్మంతరావు మాట్లాడుతూదేశంలో ఒబిసిలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసింది ఏమీలేదన్నారు. కర్ణాటకలో ఒబిసిలు మైనారిటీలు వోట్లు వేస్తె కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.రాష్ట్రంలో సిఎం కేసిఆర్ కులాల వారిగా సర్వే చేసి ఎందుకు బయట పెట్టడం లేదు?కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటి బరకు బిసి బడ్జెట్ పెట్టలేదు టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్ గా మారినప్పుడే ఇక్కడి ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, ఇనగాల వెంకట్రాంరెడ్డి, నమిండ్ల శ్రీనివాస్,ఈవి.శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, బంక సరళ, బొమ్మతి విక్రం, మిర్జా అజీజుల్లా బేగ్, అలువల కార్తిక్, తాటం రవీందర్, పులి రాజు, బండారి జనార్ధన్ గౌడ్, ఇప్పా శ్రీకాంత్, నల్ల సత్యనారాయణ, బంక సంపత్‌యాదవ్, ముప్పిడి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి ప్రభుత్వ పాఠశాలలో పురుగుల అన్నం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా సుబేదారి పాఠశాలలో అన్నంలో పురుగులు ఉన్నాయని విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తినడం మానేసి ఆందోళన చేశారు. గురువారం సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 216 మంది విద్యార్థులకు 35 కిలోల బి య్యంతో భోజనం సిద్ధం చేశారు. కానీ భోజనంలో తెల్ల పురుగులు ఉన్న విషయాన్ని విద్యార్థులు గమనించి వెంటనే తినడం మానేశారు. మధ్యాహ్న భోజన ఇంచార్జి చకను 'నవతెలంగాణ' వివరణ కోరగా అన్నంలో పురుగులు వచ్చింది నిజమేనని వెంటనే దానిని పడవేసి వేరే మంచిబియ్యంతో విద్యార్థులకు భోజనం సిద్ధంచేసి పెట్టామని తెలిపారు. కానీ గోదాంనుంచి బుధవారంమే బియ్యం వచ్చాయని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించామని తెలిపారు.





తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకువస్తాం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలో టీడీపీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ పరిశీలకులు బండి పుల్లయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కీ ఐలయ్యలు పేర్కొన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ కమిటీ కార్యవర్గం ప్ర మాణ స్వీకార కార్యక్రమం హనుమకొండలోని ఓప్రైవేటు హెూటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివద్ధి, ఆత్మవిశ్వాసం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, దేశంలోనే మొట్టమొదటిగా వృద్ధాప్య పింఛన్ పక్కా గహాలు ప్రజలకు పరిచయం చేసింది టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కంకణబద్ధులై ముందుకు సాగాలన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల ఇప్పటికి తెలంగాణలో ఉన్నాయన్నారు. అనంతరం వరంగల్ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు అర్షనపల్లి విద్యాసాగర్ రావు అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ జనరల్ బాడి సమావేశం జరిగింది. అర్షనపల్లి విద్యాసాగర్ మాట్లాడుతూ టిడిపి హయంలో జరిగిన అభివద్ధి, సంక్షేమ పథకాలకు అంకురార్పణ జరిగిందని, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మీద అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆధారాలు ఉంటే చూపాలని నాయకులు అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా క్షేత్రస్థాయిలో కమిటీలు వేసుకొని వైభవానికి సన్నద్ధం అవుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజునాయక్, హనుమకొండ సాంబయ్య, ముంజ వెంకట్ రాజం, ఎండి.రహీమ్, చాడామరియ, పుట్ట ర జినీకాంత్, గట్టు ప్రసాద్ బాబు, జిఎల్.శ్రీధర్, బార్ల యాకుబ్, రవి కుమార్, చెన్నోజు రఘుబాబు, అ నిశెట్టి సతీష్, రవీందర్ గుప్త, సురేష్, బరిగెల సుధాకర్, రాజు, దేవేందర్‌రాజు, శ్రీకాంత్, దీలిప్, సతీష్, కుమారస్వామి, సంద్ర మల్లాజి, ప్రభాకర్ పాల్గొన్నారు.

పేదరికం నిర్మూలనకై మోడీ ప్రభుత్వం కృషి : ధర్మారావు


నవతెలంగాణ-కాజీపేట

ప్రధాని నరేంద్రమోడీ పేదరిక నిర్మూలన కషి చేస్తున్నారని, రైల్వే పరిశ్రమ శంకుస్థాపనకు మోడీ వరంగల్ కు రావడం జిల్లా ప్రజలకు విశ్వాసాన్నిచ్చిందని, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు అన్నారు. కాజీపేట మీడియా పాయింటు నందు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 55శాతం ఉన్న పేదరికం నరేంద్ర మోడీ పాలనలో 16శాతం తగ్గిందని, 9 ఏళ్ల పాలనలో పేదరికం కి పరిష్కారాన్ని చూపారని, విద్యాభివృద్ధికి అనేక నిధులు కేటాయిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. 92 వేల కోట్లు నిధులు కేటాయించి ఎస్సీ ఎస్టీలు రీచార్యులుగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశాన్ని అభివద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. దాదాపు 80 కోట్ల జనాభాకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. కాజీపేటలో రైల్వే పరిశ్రమల ఏర్పాటు వలన వేలాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, శంకుస్థాపనకు మోడీ రావడం జిల్లా ప్రజల్లో మరింత విశ్వాసాన్ని నింపింది అన్నారు. మోడీ కంటే పేదవారు మళ్లీ ప్రధాని కాలేడన్నారు. రైల్వే పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 10 సంవత్సరాలు కాలయాపన చేసి, నేడు టిఆర్ఎస్ పార్టీ నాయకులు రైల్వే పరిశ్రమ స్థలాన్ని పరిశీలించి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని అవసరమైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీ బిజెపి అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, నాయకులు జలగం రంజిత్, పొనగాటి వెంకట్రావు, 45వ డివిజన్ అధ్యక్షులు శివకుమార్, చాంద్ పాషా, కుమారస్వామి, శ్రావణ్, మహేందర్, దామెరుప్పుల రమేష్, మహేంద్రన్, సురేష్, ప్రణయ్, నిఖిల్ రావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిగా కేసీఆర్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఎందుకు తీసుకురాలేదు ?

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కేంద్రం మంత్రి వర్గంలో పనిచేసిన సీఎం కేసీఆర్ నాడు కోచ్ ఫ్యాక్టరీ ఎందుకు తీసుకురాలేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రశ్నించారు. వడ్డేపల్లి ఎన్జీవోస్ కాలనీలోని తన క్యాంప్ ఆఫీసులో గురువారం రోజున పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ లో మంత్రులకు ఎమ్మెల్యే లకు, ఎంపీ కీ, స్థానిక ప్రజా ప్రతినిధులకు కోచ్ ఫ్యాక్టరీ మీద కోచింగ్ ఇస్తున్నారా లేకపోతే కేవలం, స్క్రిప్ట్ మాత్రమే రాసి ఇస్తున్నారా అర్థం కావడం లేదు అన్నారు. పాపం ఎంత కోచింగ్ ఇచ్చిన ఇక్కడ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కు, ఎంపీ దయాకర్ కు ఇతర ఎమ్మెల్యేలకు సరిగ్గా చెప్పడం రావడం లేదని అందుకే ప్రణాళిక ప్రకారం ప్రణాళిక సంఘం చైర్మన్‌ను పట్టుకొచ్చుకున్నారు అన్నారు. గ్రేటర్ వరంగల్ రెండవ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్, బీజేపీ సీనియర్ నాయకులు శివ, నిరంజన్ లు పాల్గొన్నారు.

డాక్టర్ అభినవ్‌భాస్కర్‌కు టీఎన్‌జీవోస్ అభినందనలు



నవతెలంగాణ-సుబేదారి

టీఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకులరాజేందర్ అధ్వర్యంలో కలెక్టరేట్‌లోని టీఎన్‌జీఓస్ యూనియన్ భవన్‌కు విచ్చేసిన డాక్టర్ దాస్యం అభినవ్ భాస్కర్‌ను ఉద్యోగులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ తన తండ్రి ప్రణయ్ భాస్కర్‌కు ఉద్యోగుల తో ఆత్మీయ అనుబంధం వుండేదని ఆయన మిత్రులు చాలా వరకు ఉద్యోగులే అని వారంతా తన తండ్రికి ఎలాంటి సహకారించారో ఇక ముందు కూడా మీరంతా అలాంటి సహకారమే ఇవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్రసంఘంనాయకులు శనిగారపు శ్యామ్ సుందర్, కత్తి రమేష్, భూక్యా రాము నాయక్,లక్ష్మి ప్రసాద్,జిల్లా నాయకులు సలీం,రాజమౌళి,రవి ప్రసాద్, రజిత, శ్రీలత,రాజమణి, రామ్ ప్రసాద్, రాజేష్ ఖన్నా ,ప్రవీణ్, అశోక్, భరత్, రాజీవ్, అనూప్, ప్రణయ్, పథ్వి,వెంకట్ రామ్‌రెడ్డి, గౌతమ్, పైడి రాజు, మిస్బా, శ్రీనివాస్, భాస్కర్, వెంకన్న, భగవన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మల్లేశం, సుధాకర్, జిలుకెర రమేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన బక్కి కమలమ్మ, చొప్పరి సరోజన గురువారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్,వీరితో పాటు వార్డు సభ్యులు నూనె ఏకాంతం, మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, కొల్లూరి నాగరాజు, బక్కీ రాజు, కొండా వెంకటేశ్వర్లు, ఆలువాల వీరాస్వామి, వంగ సాయి, జంగ వీరమల్లు తదితరులు ఉన్నారు.

సబ్‌స్టేషన్ ముందు ధర్నా, దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-శాయంపేట

రైతాంగానికి 24 గంటల కరెంటు వద్దని, మూడు గంటల కరెంటు చాలు అని టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేకిలా మాట్లాడిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణప్రాంతం నుండి తరిమి కొట్టాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. తెలంగాణ రైతులకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, రైతులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌సిఎస్ చైర్మన్ కుసుమ శరత్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, సర్పంచులు చిట్టిరెడ్డి రాజిరెడ్డి,అరికిళ్ళ ప్రసాద్, పోతు సుమలత రమణారెడ్డి, ఉపసర్పంచ్ సుమన్, ఆదిరెడ్డి, శంకరాచారి, రాజేందర్, మో హన్, కష్టారెడ్డి, కరన్‌బాబు,పాపయ్య,కార్తీక్,రాజమహమ్మద్, చిరంజీవి, ప్రభాకర్ పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని రంగాపురం సబ్ స్టేషన్ ఎదుట నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రేవంత్ రెడ్డి దిష్టిబొ మ్మను దహనం చేసి వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి రైతులే బుద్ధి చెప్పాలని బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ ప్రవీణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తానని పగటి కలలు కంటున్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందే వ్యవసాయానికి మూడు గంటలు ఇస్తే సరిపోతుందని వ్యాఖ్యానించడం తెలంగాణ రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమేనన్నారు.ఈ కార్యక్రమాలలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



ఈఎంఆర్ సంస్థ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో ఈఎంఆర్ఎస్ఐ 102 సంస్థలో ఉద్యోగాలకొరకు ఈ నెల 15 నుండి ధరఖాస్తు లను ఆహ్వానించడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శివకుమార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ ఎం నరేష్ లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకోవాలని అనుకునే అభ్యర్ధులు తమ ఓరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జిరాక్స్ సెట్టు తీసుకురావాలని తెలిపారు. 10వ తరగతి పాసై, 23 నుండి 35 సంవత్సరాలు లోపు వయస్సు కలిగిఉండాలన్నారు. ఎల్ఎంవి విత్ బ్యాడ్జ్ కలిగి కనీసం మూడు సంవత్సరాల అనుభవం ఉండాలని తెలిపారు. ఇంటర్వ్యూ హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఇంకా పూర్తి వివరాలకు 9121232224,9154269788, నంబరుకు సంప్రదించవచ్చని వారు తెలిపారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-గోవిందరావుపేట

రేపు(శనివారం) ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఈ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు అధ్యక్షతన జరుగుతుందని కావున అధికారులు ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై సమావేశాన్ని సజావుగా నిర్వహించుకునేందుకు సహకరించగలరని కోరారు.

చివరి లబ్దిదారుడి వరకు రూ.లక్ష ఆర్థిక సహాయం

మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ - ములుగు

చివరి లబ్దిదారుడి వరకు బీసి కులవృత్తులు, చేతి వృత్తుల వారికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి ఆయన మాట్లాడారు. బీసీ కులవృత్తులు, చేతివృత్తుల సంరక్షణకు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక చర్యలు తీసుకు న్నారని మంత్రి తెలిపారు. కులవృత్తులు, చేతి వృత్తులు చేసుకునే వారికి ప్రోత్సాహం అందిస్తే ఎదుగుతారనే ఉద్దేశంతో లక్ష రూపాయలు గ్రాండ్ అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, ఈ పథకాన్ని జూన్ 9వ తారీఖున సీఎం కేసీఆర్ లాంచనంగా ప్రారంభించారని మంత్రి



పేర్కొన్నారు.జూన్ 20 వరకు బీసీ కుల వత్తులకు ఆర్థిక సహాయం కోసం 5లక్షల28వేల దరఖాస్తులు స్వీకరించామని, అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సహాయం అందే వరకు ఈ పథకం కొనసాగుతుందని అన్నారు. జూలైలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 300 మందికి జూలై 15 నుంచి లక్ష రూపాయలు చెక్కుల పంపిణీ చేయాలని సూచించారు. బీసి కులవృత్తుల, చేతి వత్తుల చేసుకునే నాయిబ్రాహ్మణులు , విశ్వ బ్రాహ్మణులు, రజకులు మొదలగు 15 రకాల కులాలకు చెందిన దరఖాస్తులను మొదటి ప్రాధా న్యతగా సహాయం అందించాలని, ఇతర దరఖాస్తుదారులకు తదుపరి విడతలలో సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 50మంది లబ్దిదారులకు మాత్రమే వర్తిస్తుంది, కొన్ని వర్గాల వారికి మాత్రం వస్తుందని అసంపూర్తి వార్తలు ప్రచారంలో ఉన్నాయని, ఇవి ఏ మాత్రం వాస్తవం కాదని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దాదాపు సంవత్సర కాలం వరకు ప్రతి నెల లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తామని తెలిపారు. చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే సమక్షంలో ప్రారంభించాలని తెలిపారు. ప్రభుత్వ సహాయం అందుకున్న లబ్దిదారుల వారికి నచ్చిన చోట అవసరమైన పరికరాలు కొనుగోలు చేసి కులవత్తి చేసుకోవచ్చని, నెల రోజుల లోపు అధికారులు సదరు లబ్దిదారుని యూనిట్ వివరాలు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన లబ్దిదారుల వివరాలను జిల్లా ఇన్‌చార్జి మంత్రితో ఆమోదింప చేసుకొని జూలై 15 నుంచి చెక్కుల పంపిణీ ప్రారంభించాలని అన్నారు. బీసి కులవత్తుల, చేతి వత్తుల వారికి ప్రభుత్వం సహాయం అందించిన తరువాత దరఖాస్తు చేసుకున్న ఇతర బీసి కులాలకు సహాయం అందిస్తుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య జిల్లా అదనపు కలెక్టర్ వై వి గణేష్, జిల్లా బీసి అభివద్ధి అధికారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-టేకుమట్ల

రైతు సంక్షేమ అభివద్దే బి ఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి అన్నారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి, మండల కేంద్రంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంటు వద్దు 3 గంటలు ఇస్తే సరిపో తుందని రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే మోసపూరిత ఆలోచనల నుండి తెలంగాణ ప్రజలను రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతాంగ అభివద్ధి కొరకు ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా పథకాలతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అర్థం లేని మాటలు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మోసపూరిత వాక్యాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, వైస్ ఎంపీపీ ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, సర్పంచులు పొలాల సరోత్తమ్ రెడ్డి, ఉద్దెమారి మహేష్, చింతలపల్లి విజయ స్వామి రావు, అడగాని లతా రామారావు, కట్కూరి నరసింహారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్,ఎంపీటీసీ సభ్యులు సంగి రవి, పింగిలి వెంకటేశ్వర రెడ్డి, బిక్కినేని అనిత సంపత్ రావు, కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్, మండల నాయకులు లింగారెడ్డి, బొడ్డు సదానందం, బొల్లు సరోత్తం రెడ్డి, యువజన నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆర్థికసాయం

నవతెలంగాణ - ములుగు

ఇటీవల తండ్రిని కోల్పోయిన మండలంలోని కాశిందేవి పేట్ గ్రామానికి చెందిన సల్మా నిఖాకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ గురువారం పేద కుటుంబానికి అండగా పెద్ద అన్నగా నిలిచి 10 వేల రూపాయలు ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, టీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, టీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్, ఎస్సిసెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, గుండెబోయిన రమేష్, బోడ రాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

సేవలో సామాజిక కార్యకర్త రామకృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తుండడంతో మండల కేంద్రంలో ప్రతి వీధిలోను చెత్త కుప్పలు పేరుకుపోయాయి. దుర్గంధ భరితంగా మారిన గ్రామాన్ని తన శక్తి మేరకు పరిశుభ్రంగా ఉంచాలని సంకల్పంతో సామాజిక కార్యకర్త అయిన తుమ్మల రామకష్ణ స్వయంగా రిక్షా తో చెత్తను తరలించితన వంతు కర్తవ్యాన్ని నెరవేస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం జిపి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి పేరుకుపోయిన చెత్తను తొలగించే విధంగా కృషి చేయాలని అన్నారు. 163 వ జాతీయ రహదారి వెంట గ్రామం పొడవున చెత్త కుప్పలు పెరిగి మురికి కంపు కొడుతున్నాయని సాధ్యమైనంతవరకు చెత్తను నివారించాలన్న సంకల్పంతో తరలించడానికి ప్రయత్నించానని అన్నారు. పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున ప్రజలు వ్యాపారులు సాధ్యమైనంత వరకు తమ చెత్తను తామే స్వయంగా తరలించుకునేందుకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాగా రామకష్ణ సేవా కార్యక్రమాన్ని చూసి గ్రామస్తులు అభినందించారు.

నేడు డయల్ యువర్ డీఎం

టిఎస్ఆర్టిసి 2 డిపో డిఎం సురేష్

నవతెలంగాణ- ములుగు

టిఎస్ ఆర్టిసి వరంగల్-2 డిపో అధ్వర్యంలో ములుగు, వేకటపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటపురం మండలయిన ప్రజల కొరకు డయల్ యవర్ డిఎం కార్యక్రమం నేడు (శుక్రవారం) ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు జరుగునని వరంగల్ -2 డిపో మేనేజర్ జి సురేష్ గురువారం తెలిపారు. మండలాల ప్రయాణికులు తమ సమస్యలు, సలహాలు, సూచనలు కొరకు 9959226048లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఈనెల 15 న స్పాట్ అడ్మిషన్స్

నవతెలంగాణ- ములుగు

ఈనెల 15 న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంకు జరుగు స్పాట్ అడ్మిషన్స్ కు విద్యార్థులు హాజరు కావాలని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల జాకారం ప్రిన్సిపాల్,జిల్లా సమన్వయ అధికారి జూలూరు యాదగిరి గురువారం తెలిపారు.2023 -24 విద్యా సంవత్సరంనకు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలురు)జాకారంలోని,సాంఘిక సంక్షేమ గురుకులం కళాశాల (బాలికలు)ములుగుల, సాంఘిక సంక్షేమ గురుకులం కళాశాల (బాలురు) ఎటునాగారంలోని,(మల్లంపల్లి) కళాశాలలో గల ఎంపీసీ, బైపిసి లో గల ఖాళీ సీట్లను భర్తీ చేయుటకై ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్ కై అర్హత గల విద్యార్థులు తమ వర్జినల్ సర్టిఫికెట్లతో పైన పేర్కొన్న కళాశాలకు ఈనెల 15 న ఉదయం 9గంటలకు హాజరై స్పాట్ అడ్మిషన్ పొందగలరని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు ప్రిన్సిపాల్ జాకారం - 9704550188, ప్రిన్సిపాల్ (బాలికల) ములుగు 7995010600, ప్రిన్సిపాల్ ఏటూరునాగారం, మల్లంపల్లి 7995010599, సంప్రదించాలని తెలిపారు.

మండలంలో జడ్పిటిసి సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండలంలోజెడ్పీటీసీ గుడాల అరుణ సుడిగాలి పర్యటన చేశారు. మెట్పల్లిలో బీరసాగర్‌కు సంబంధించిన లబ్ధిదారుల పోడు పట్టాల పంపిణీ చేశారు. కన్నె పెళ్లిలో మెడికల్ క్యాంపు సందర్శించారు. కాళేశ్వరం లోని గురుకుల ఆశ్రమ పాఠశాల తనిఖీ చేశారు. మహదేవపూర్ హాస్పిటల్‌లో అన్నారానికి సంబంధించిన అమ్మాయిని పాము కరవగా పరామర్శించారు. వర్షానికి బీరసాగర్ రోడ్డుపైకి మట్టి రావడం వలన వాహనాలు జారి పడుతున్నాయని, మట్టి తొలగించాలని సంబంధిత అధికారులకు తెలిపారు.

ప్రయివేటు వ్యక్తులతో పని .. అడ్డుకున్న జీపీ సిబ్బంది

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బెగుళూరు గ్రామ పంచాయతీ లో, డైలీ లేబర్‌ను పెట్టి పని గురువారం చేయిస్తుండగా వారిని జీపీ సిబ్బంది అడ్డుకున్నారు. పారలు తీసుకోని వారిని అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తాము సమ్మె చేస్తుంటే , మరోవైపు ప్రయివేటు వ్యక్తులతో పనిచేయించడం సరికాదన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

బదిలీపై వెళ్తు కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్లలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన మల్లికార్జున్ రెడ్డి కాటారం బదిలీ అయిన సందర్భంగా, కాటారం మండలం నుండి తాడిచెర్లకు విధులు తోటి పంచాయతీ కార్యదర్శులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ విక్రమ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాద హామీ సిబ్బంది పాల్గొన్నారు.



జీపీ కార్మికుల వినూత్న నిరసన

బొగ్గుల వాగులో గంటపాటు జలదీక్ష

నవతెలంగాణ - ములుగు

గత ఎనిమిది రోజులు గా పంచాయతీ కార్మికుల సమస్యపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని నిరసిస్తూ జిల్లా ములుగు మండలంలోని సర్వాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బొగ్గులో వాగులో ఏజెన్సీ గ్రామా పంచాయతీ లలో పని చేస్తున్నా పంచాయతీ కార్మికులతో సిపిఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం బొగ్గు ల వాగులో గంట పాటు జలదీక్ష చేసి నిరసన తెలిపారు. సీపీఐ(ఎం) ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ హాజరై మాట్లాడుతూ పంచాయతీ కార్మికులన్యాయమైన సమస్య లు తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మల్టిపార్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని పంచాయతీ కార్మికులను అందరిని పర్మినెంట్ చేయాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలనీ డిమాండ్ చేశారు. వారి సమస్య ల పరిష్కారం కొరకు బేషజాలకు పోకుండా పంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. కంచె రమేష్,పాయం నరేష్,సల్లూరి విష్ణు, నాలి సాంబయ్య, కోటేం సూర్యనారాయణ, అల్లెం సమ్మయ్య, గొల్ల అరుణ్, లాడేళ్ల బాగువన్, సంపత్, బండి కొమురయ్య, సంపత్, స్వర్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-గణపురం

రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వొద్దు. అంటూ రైతులపై నిర్లక్ష్యంగా మాట్లాడిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. మండలంలోని చెల్పూర్ సబ్ స్టేషన్ ముందు బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డికి రైతుల మీద ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. 3 గంటలు కరెంట్ ఇస్తే చాలు అంటూ తన అక్కసు వెళ్ళగక్కాడన్నారు. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్ సర్పంచులు నడిపల్లి మధుసూదన్ రావు. నారగాని దేవేందర్ గౌడ్ మామిడి రవి రామంచ భద్రయ్య ఎంపిటిసిలు శివశంకర్ గౌడ్ మంద అశోక్ రెడ్డి చెన్నూరి రమాదేవి మధుకర్ సుధర్మ మలహర్రావు తదితరులు పాల్గొన్నారు



చిట్యాల: అన్నదాతలను అక్కున చేర్చుకొని 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్, రైతులపై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలతో బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు బగ్గుమన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి జడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడారు. ఉచిత విద్యుత్ పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావని, బేషరతుగా తెలంగాణ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మడికొండ రవీందర్రావు యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, ఇన్చార్జి సర్పంచ్ పూర్ణచందర్ రావు,ఎంపిటిసి కట్కూరి పద్మ నరేందర్, సర్పంచులు కామిడీ రత్నాకర్ రెడ్డి, చింతల శ్వేత సుమన్, పుట్టపాక మహేందర్, నాయకులుబుర్ర శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్ళపల్లి : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 24 గంటల విద్యుత్ అంశంపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ కూడలి వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం జడ్పిటిసి జోరుక సదయ్య మాట్లాడారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు, పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, సర్పంచ్ లు రాములు, శ్రీనివాస్, నాయకులు పున్నం చందర్ రావ్, సంజీవరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహా రెడ్డి, రాజు, శివాజీ, చందర్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మె @ 8వ రోజు

నవతెలంగాణ- గణపురం

గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గురువారం వినూత్న రీతిలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు గురువారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం విడ్డూరమన్నారు. మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌళి మండల అధ్యక్షులు చెప్యాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, మహబూబ్ పాషా. కారోబార్లు శివుడు రంజిత్ మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, పొన్నం రఘు, సిబ్బంది జెన్నే రాధా, అమత, సమ్మయ్య లక్ష్మి సంధ్య, సమ్మక్క, రాణి, తదితరులు పాల్గొన్నారు











గ్రామపంచాయతీ ఏకగ్రీవ తీర్మానం

మహాదేవపూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జీపీ సిబ్బంది గురువారం మండలంలోని అన్నారం గ్రామపంచాయతీలో ఏకగ్రీవంగా తీర్మానించారు. సర్పంచ్ వేమునూరు రమాదేవి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సభ్యులు సమావేశం నిర్వహించారు. సమ్మెతో గ్రామంలో పారిశుద్యం లోపిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి తగు సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ మేరకే జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారిని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఉప సర్పంచ్ దూనె సమ్మయ్య, వార్డు సభ్యులు బండం లక్ష్మి విన్నపురెడ్డి రమాదేవి, నాకు నూరి రామకష్ణయ్య పర్షవేని ఇర్గురాల అంకయ్య, కొడిపల్లి చిన్న మల్లయ్య, బెల్లంపల్లి శారద పాల్గొన్నారు

చిట్యాల: గ్రామ పంచాయతీ సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం ఎనిమిదవ రోజు కొనసాగుతుంది మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ను సంపూర్ణ మద్దతు తెలుపుతూ సంఘీభావం తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు స్థానిక సర్పంచి పూర్ణచంద్రావు సిద్దంకి భాస్కర్ చింతల శ్వేతా సుమన్ దామెరబోయిన నారాయణ పువ్వాటి రాజీ వెంకటేశ్వర్లు జవహర్ నాయకులు ఏలేటి రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : ఎనిమిది రోజులుగా మండలం కేంద్రంలో వివిధ గ్రామ పంచాయతీల సిబ్బంది, కార్మికులు చేపట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మెకు గురువారం ప్రజా సేవకులు భూక్య దేవ్‌సింగ్ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో దేవ్‌సింగ్ మాట్లాడుతూ గ్రామ సిబ్బంది చేస్తున్న పోరాటం న్యాయపరమైనదని వారందరినీ ప్రభుత్వం వెంటనే గుర్తించి వారి ఉద్యోగాలకు భరోసా కల్పిస్తూ వారి ప్రధాన డిమాండ్ గ్రామపంచాయతీలలో పని చేసే సిబ్బంది ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయాలని అన్నారు. వారికి ప్రభుత్వం నుండి ప్రమాద బీమా సౌకర్యం రూ.10 లక్షలు ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. హక్కులు సాధించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. సామాజికవేత్త దొంతి విజేందర్ రెడ్డి హాజరై వారికి సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు.

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

పంచాయతీ కార్మికులు నిరవధికంగా నిర్వహిస్తున్న సమ్మె గురువారం 8వ రోజుకు చేరుకుంది. ఈరోజు సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు కండ్లకు గంతలుగా నల్లని గుడ్డ కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వము కళ్ళుండి కూడా తమ న్యాయమైన డిమాండ్లను పరిశీలించడం లేదని అందుకు నిరసనగా కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని పంచాయతీలు వర్షాకాలంలో ముంపు కంపు కార్యాలయాలుగా మారుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సతీష్ తో పాటు అన్ని గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో యూనియన్ మద్దతు

ఎనిమిది రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు గురువారం మండల కేంద్రంలో ఆటో యూనియన్ డ్రైవర్లు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు గోరంట్ల సాంబశివరావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించి ప్రజా ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలలో పంచాయతీ కార్మికులను సన్మానించిన ప్రభుత్వం వారి డిమాండ్లు ను కూడా అదే విధంగా నెరవేర్చాలని అన్నారు. ఆటో యూనియన్ అధ్యక్షులు ధోని సాయిలు, గాజుల చంద్రయ్య, పాయం వెంకన్న, కురుసం నాగరాజు, నావారం మహేశ్, సంగి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు : గ్రామపంచాయతీ కార్మికుల కు జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని,మల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలనీ చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 8 రోజుకు చేరింది. ఈరోజు జిపి కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. జీపీ జెఏసి కన్వీనర్ ఓ రఘు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు మరియు పర్మనెంట్ కోసం అనేక సంవత్సరాల తరబడి పోరాడుతున్నప్పటికీ న్యాయం జరగలేదని అన్నారు. కార్మికుల ఉద్యోగ భద్రత, జీవో నెంబర్ 60 ప్రకారం 30% పిఆర్సి పెంపు అమలు చేయాలని, పీఎఫ్ ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాదవశాస్తు మరణించిన కార్మికుల కుటుంబానికి 5 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం, పిఎఫ్, ఈఎస్ఐ అందించాలని, మల్టీపర్పస్ 51 జీవోను సవరించి, కేటగిర్ల వారిగనే పనులు కొనసాగించాలని, కారోబార్లను పంచాయతీ సహాయ కార్యదర్శి లుగా నియమించాలి అన్నారు. స్వరూప, జితేంద్ర చారీ, అశోక్, సాంబయ్య, భద్రమ్మ,సుధాకర్,సురేందర్, రామకష్ణ, రమేష్, బాబు, మాధవ స్వామి తదితరులు పాల్గొన్నారు.



వరదల్లో కొట్టుకొచ్చిన పాడి గేదెలు

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాలేశ్వరం సమీపంలోని గోదావరిలో సుమారు 20 పాడి గేదెలు కొట్టుకువచ్చాయి. అవి ఎక్కడి నుండి కొట్టుకు వచ్చాయో తెలియదు. త్రివేణి సంగమం వద్ద ప్రాణహిత నదిలో కొట్టుకువచ్చినట్లు స్థానికులు గుర్తించారు. ఎగువప్రాంతం మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల ప్రభావంతో వరదల్లో ఈ గేదెలు కొట్టుకు వచ్చినట్లు భావిస్తున్నారు. మహారాష్ట్రలో గోదావరి తీరం వెంట మేతకు వెళ్లిన గేదెలు వరదలో కొట్టుకు వచ్చినట్లు స్థానికులు భావిస్తున్నారు. కాళేశ్వరం వద్ద ఆ గేదెలన్నీ సురక్షితంగా ఒడ్డుకు చేరడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ గేదెలు మహారాష్ట్ర కు చెందినవా లేక మంచిర్యాల జిల్లాకు చెందినవా ఆరా తీస్తున్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మహాదేవపూర్



తెలంగాణ రైతాంగానికి ఉచిత విద్యుత్ అవసరం లేదని అహంకారపూరిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసిస్తూ గురువారం మహాదేవపూర్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

'హరితహారం' మొక్కల పండుగ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో గురువారం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్/స్వాతంత్ర్య భారత్ వజ్రోత్సవ సంబురాల్లో భాగంగా హరితహారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హరితహారం మొక్కలు నాటే పండుగ ను ఇంటింటా విజయవంతం చేయాలని గ్రామ ప్రజలకు సర్పంచ్ శ్రీపతి బాపు పిలుపు నిచ్చారు. నాటి స్వాతంత్ర్య స్ఫూర్తి ఫలితమే ప్రభుత్వం చేసే పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సమ్మయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం కాళేశ్వరం పి హెచ్ సి పరిధిలో ని మెట్ పల్లి గ్రామపంచాయతీ లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వివిధ అనారోగ్య సమస్య లకు మందులు పంపిణీచేయటం జరిగింది అదేవిదంగా ఈ వర్ష కాలంలో సీసనల్ వ్యాధులు రాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలు పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ విషయాలపై గ్రామ ప్రజలకు అవగాహనా కల్పించారు. కలిషిత నీరు,ఆహారం, తీసుకోవడం వల్ల డయోరియా, కలరా వస్తాయని .దోమల వల్ల మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా తదితర వ్యాధులు వస్తాయని అన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి నిల్వలు లేకుండ చూసుకోవాలని



డ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముల్కల శోభ రవీందర్ రెడ్డి, కాళేశ్వరం మెడికల్ ఆఫీసరు డాక్టర్ సుస్మిత, హెల్త్ సూపర్ వైజర్ సమ్ము , హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం రాజమణి ఆశా వర్కర్స్ శ్రీలత, తిరుపతమ్మ , తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ప్రధానోపాధ్యాయుడు అర్రోజు విజయ్ కుమార్ నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సర్కారు పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తుందన్నారు. ఉచిత విద్య, భోజనం, దుస్తుల పంపిణీ, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను పంపిణీ చేయడంతో పాటుగా, నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. మన ఊరు-మనబడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలో రూపురేఖలు మారాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, టకీం పాషా, వెంకన్న, శ్రీధర్, యాకయ్య, విజయ్‌కుమార్, శ్రీనివాస్, హైమ విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్సిడీ పై ఆయిల్ పామ్ సాగు

నవతెలంగాణ-లింగాలఘనపురం

తొంభై శాతం సబ్సిడీపై ఆయిల్ పామ్ పంటసాగు ప్రభుత్వం అందిస్తుందని ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ జిల్లా ఇంఛార్జి రామకృష్ణ తెలిపారు. గురువారం మండలం లోని వనపర్తి గ్రామం లో ఆయిల్ ఫామ్ పంట గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయిల్‌ఫామ్ పంటను 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వం ఇస్తున్నది కాబట్టి రైతు లందరూ ఈ అవకాశం వినియోగించు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వనపర్తి సర్పంచ్ శ్రీధర్, ఎఈఒ శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ ఆత్మీయ శంఖారావాన్ని విజయవంతం చేయండి

బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ శర్మ

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 23న ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లోని సాయిరూప ఫంక్షన్‌హాల్‌లో బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే బ్రాహ్మణ ఆత్మీయ శంఖారావంను విజయవంతం చేయాలని బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్‌శర్మ పిలుపునిచ్చారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో గురువారం బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరు సుధాకర్‌కు శాలువాతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన బ్రాహ్మణులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, విదేశాలకు వెళ్లే పేద బ్రాహ్మణులకు రుణ సాదుపాయం అందించాలని, సిక్స్ ఏ, సిక్స్ బి, సిక్స్ సి గ్రాండ్‌పై స్పష్టత ఇవ్వాలని, పేద బ్రాహ్మణులకు రూ.3 లక్షల భృతి కల్పించాలని, పేద గ్రామీణ విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యతోపాటు ఉపకార వేతనాలు అందించాలన్నారు. విధిగా బ్రాహ్మణులు, సంఘం ప్రతినిధులు హాజరై శంఖారావాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొలవజుల రమేష్‌శర్మ, ప్రతినిధులు ఓలేటి వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

యాదవులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి



నవతెలంగాణ-తొర్రూరు

ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, మత్స్య శ్రీనివాస్ యాదవ్‌లపై అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని భారత యాదవ సమితి తొర్రూరు మండల కన్వీనర్ వల్లపు యుగేంధర్‌యాదవ్ కోరారు. గురువారం డివిజన్ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇటీవల కాలంలో ఖమ్మం పట్టణంలో శ్రీకృష్ణుని రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని వ్యతిరేకించినందుకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అధికార బలంతో తన అనుచరులతో ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులపై తప్పుడు కేసులు బనాయించి, నాన్ బెయిల్ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీకృష్ణుని రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని మంత్రి అజయ్‌కుమార్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఓడిపోతామనే భయంతో యాదవ సంఘం జిల్లా నాయకుల కుటుంబసభ్యులను మానసికంగా వేధిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దుశ్చర్యలను మానుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారత యాదవ సమితి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వినయ్, ప్రభాకర్, శ్రీకాంత్, లింగన్న, మనీ, లోకేష్, భారత యాదవ సమితి మండల నాయకులు, యాదవ సోదరులు పాల్గొన్నారు.

అవినీతి ముఖ్యమంత్రిని గద్దె దింపడమే కాంగ్రెస్ లక్ష్యం

ఏఐసిసి ఆదివాసి జాతీయ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి డాక్టర్ బెల్లయ్య నాయక్



నవతెలంగాణ-గూడూరు

రాష్ట్రంలో అవినీతి ముఖ్యమంత్రిని గెద్ద దింపడమే కాంగ్రెస్ లక్ష్యమని, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాటలను బీఆర్ఎస్ వక్రీకరించడం విడ్డూరమని, రైతులను రాజు చేయడమే రానున్న కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఏఐసిసి, ఆదివాసి జాతీయ ఉపాధ్యక్షుడు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి డాక్టర్ బెల్లయ్యనాయక్ అన్నారు, గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ పై మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ నాయకులు ఎడిట్ చేసి కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బొంద పెట్టడం ఖాయమన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఖచ్చితంగా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు కత్తి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, నాయకులు కన్నబోయిన వెంకన్న మండల మల్లేష్, బాలునాయక్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

అప్పుల పాలవుతున్న మధ్యాహ్న భోజన మహిళా కార్మికులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు కిరాణా దుకాణాల వద్ద అప్పుచేసి సరుకులు తెచ్చి వండిపెట్టి అప్పుల పాలవుతున్నారని ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు . మంగళవారం మండలంలోని కల్వల గ్రామంలో మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు. ఈకార్యక్రమంలో లలిత, జ్యోతి, లలిత, భాగ్య ,శోభ తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ నియోజకవర్గంలో మళ్లీ టికెట్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

బీఆర్ఎస్ మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్

నవతెలంగాణ-నరసింహులపేట

డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులుగా బిఆర్ఎస్ .పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెడ్యానాయక్. ఎన్నికవడం నియోజక వర్గ ప్రజలు ఆనందపడుతున్నారు. అలాగే ఇదే రోజున రాష్ట్రమంతటా వర్షాలు పడటం రైతన్నలు శుభ సూచకంగా భావిస్తూ మన తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గా మన.ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్య ఆశీస్సులతో ఏడవసారి డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేయుటకు ఎమ్మెల్యే టికెట్ కన్‌ఫామ్ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా డోర్నకల్ నియోజకవర్గం నుండి ఘన విజయం సాధించి తెలంగాణ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి పదవీని చేపట్టబోయే ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్





రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి..

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు.. దిష్టిబొమ్మల దహనం

నవతెలంగాణ-పెద్దవంగర

రైతు బాంధవుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతాడని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మలు అన్నారు. రైతంగానికి 3 గంటల విద్యుత్ చాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. గురువారం మండలంలోని వడ్డెకొత్తపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి యాదగిరి రావు, సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, బానోత్ వెంకన్న, కనుకుంట్ల వెంకన్న, బంధు వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుధీర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, ఎంపీటీసీ సభ్యులు ఎర్ర సబిత, జ్ఞానేశ్వర చారి పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి కేశబోయిన కుమారస్వామి, ఆరుట్ల వెంకటరెడ్డి, జాటోత్ దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో:

మండలంలోని నీర్మాల గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కరెంటుపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నిరసనగా నీర్మాల, రామరాజు పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు నిరసన తెలిపి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తగలవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, నీర్మాల,రామరాజు పల్లి గ్రామ ఎంపీటీసీ మేడా కళ్యాణి వెంకటేష్, కొడకండ్ల మార్కెట్ డైరెక్టర్ కూతటి నరసింహులు, మండల ఉపాధ్యక్షులు ఇంటి మల్లారెడ్డి, ఎడ్ల రవి, సీనియర్ నాయకులు మేడ మైసయ్య, ఆగేష్, చంద్రమౌళి, కొత్త చితరంజన్ రెడ్డి, కాడబోయిన సోమయ్య, బండారి నరసింహులు,సింగారపు అశోక్, కొప్పుల బిక్షపతి, మేడ బిక్షమయ్య,సింగారపు మధు, మల్లేష్,లింగస్వామి,భరత్ బలరాం,వార్డు మెంబర్స్ బింగి శ్రీనివాస్, మేడ కవిత రామ్ దయాకర్,పల్లెర్ల సంధ్యారాణి నవీన్, మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దాసగాని భాను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాష తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ముందు నిరసన

గూడూరు:

రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన పై బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గూడూరు సబ్ స్టేషన్ ముందు ధర్నా చేసి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గుండెంగా ఎంపీటీసీ బోడ కిషన్ , సురేష్. హరీష్. ముందుల ప్రవీణ్ , సతీష్ , వెంకన్న. స్టాలిన్. మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరులో..

ఉచితంగా అందిస్తున్న 24 గంటల కరెంట్ పై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రము లోని తొర్రూర్ సబ్ స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ, పట్టణ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, బిందు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జనగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు, గుగులోతు శంకర్, పందుల యాకయ్య ఎస్కే అంకుష్, జై సింగ్, నలమాస సంపత్, కుర్ర శ్రీనివాస్, కర్ణ నాగరాజు, బిజ్జాల అనిల్, ధరావత్ రమేష్, రాయిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గార్లలో:

:రాష్ట్రంలో 24 గంటలు విద్యుత్ సరఫరా అవసరం లేదని, 3 గంటలు ఇస్తే సరిపోతుందని వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ ఎస్ అధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషను ముందు గురువారం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మన్‌నాయక్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్,నాయకులు జి.గణేష్, ఐ.రావూజీ, పి.లింగయ్య,శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్ ,వీరన్న, శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి





దీక్ష శిబిరంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గార్ల

గ్రామ పంచాయతీలలో పచ్చదనం, పరిశుభ్రత కోసం జీవితాలను పనంగా పెట్టి అరకొర వేతనాలతో విధులు నిర్వహిస్తున్న పారిశుద్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) అధ్వర్యంలో చేపడుతున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె గురువారం 8వ రోజుకు చేరుకుంది. స్థానిక ఎంపిడివో కార్యాలయం ప్రాంగణంలో జరుగుతున్న దీక్ష శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి సందర్శించి దీక్షలో కూర్చుని సంఘీబావం తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలు ప్రయివేటు కంపెనీలకు, కార్పొరేటర్లకు దోచిపెడుతున్న ప్రభుత్వం, కరోనా లాంటి కష్టకాలంలో పారిశుధ్య పనులు నిర్వహించిన కార్మికుల సమస్యలను మాత్రం ప్రభుత్వం పరిష్కరించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చెప్పారు. ఈసమ్మె లో మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.దాస్, దస్తగిరి, కార్మికులు వీరాస్వామి, కిషన్, జితేందర్, భావ్‌సింగ్,అశోక్, ప్రేమ్, దయాకర్ తదితరులు ఉన్నారు. కాగ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, నాయకులు జి.వెంకటరెడ్డి, బి.రవి, రూపాబాయి, హతీరాం, పఠాన్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ సంఘాల మద్దతు

గ్రామ పంచాయతీ కార్మికులు చేపడుతున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రం లో చేపట్టిన దీక్షకు టిఎస్ టిటిఎఫ్, టిఎస్ ఎటిఏఫ్‌లు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. సంఘీభావం తెలిపిన వారిలో అయా సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు ఎం.శివ, ఈరు, బి.వీరు, రామచంద్రు, భోజ్య , నరేష్, రాము తదితరులు ఉన్నారు.

కేసముద్రంరూరల్‌లో.. గురువారం ఇనుగుర్తి మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్‌లో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా 8వ రోజు మోకాళ్లపై ఉండి నిరసన వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి జెల్లే జయరాజ్ దీక్ష శిబిరాన్ని ప్రారంభించి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు 8 రోజులుగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. గ్రామాలలో సైడ్ కాలువలు మురుగు నీటితో నిండిపోయి వీధి వీధినా చెత్తతో నిండి దుర్గంధం వస్తుందని అన్నారు. దీనివల్ల గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు .ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు 19 వేల రూపాయలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, భీమా సౌకర్యం రూ.10 లక్షలు ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలియజేసినారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు.. ఈసమావేశంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్ష, కార్యదర్శులు బోళ్ళ రాములు, బూర యాక లక్ష్మి ప్రసాద్, నల్లమాస శ్రీను పిట్టల శ్రావణ్, ధారావత్, జల్లే కుమార్, పార్వతి యాకమ్మ భిక్షం, ముప్పారం కారోబార్ రాము, ఇద్దమ్మా దేవేంద్ర దీక్షలో కూర్చున్నారు.

దేవరుప్పులలో: గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె 8వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు గురువారం కండ్లకు గంతలు కట్టుకొని ధర్నా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో బస్వ రామచంద్రు, మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి సంగీ కరుణాకర్, ఉపాధ్యక్షులు గుడిశాల సోమయ్య ధరావత్ రమేష్, సహాయ కార్యదర్శి , కారుపోతుల శంకర్, గుగులోతు రమేష్ , భాషిపాక ఎల్లయ్య భాషిపాక లక్ష్మి, కోశాధికారి ఎడవెల్లి వెంకట్ రెడ్డి, సహాయ కోశాధికారి ఘనగాని ఉప్పలయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పైండ్ల వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు, ఉప్పుల ఐలయ్య, జోగు ఎల్లయ్య బానోతు సైదులు, వారాల సోమరాజు, జోగు కలమ్మ జాతోతు బుచ్చమ్మ , గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు..

నర్మెట్టలో: నర్మెట్ట మండల కేంద్రములో గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె 8వ రోజున వంట వార్పు కార్యక్రమం చేసి, కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. నర్మెట్ట మండల జెఏసి నాయకులు మాట్లాడుతూ కారోబార్, బిల్ కలెక్టర్‌లను, ఇతర సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాని డిమాండు చేశారు. ఈకార్యక్రమంలో మండల జెఏసి నాయకులు సిద్దులు, కృష్ణ, రమేష్, విజయ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

15 నుండి బీసీ కుల వృత్తులకు రూ.లక్ష సహాయం

వీడియో సమావేశంలో మంత్రి గంగుల వెల్లడి

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

జూలై 15 నుండి బీసీ కుల వృత్తుల వారికి రూ.లక్ష ఆర్థిక సహాయం పంపిణీ చేపడుతున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. గురువారం కరీంనగర్ నుండి ఆయన అధికారులతో కలిసి కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి లబ్ధిదారునికి సహాయం అందే వరకు పథకం కొనసాగుతోందని, ప్రతి నెల కులవృత్తుల వారికి సహాయం చెక్కులను పంపిణీ చేస్తామన్నారు. ఈనెలలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 300 మందికి సహాయం అందుతుందన్నారు. బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ ఈపథకం కింద ధరఖాస్తు చేసుకున్న 5.28 లక్షల మంది అభ్యర్థుల్లో 15 కులాల వృత్తుల, చేతి వృత్తుల వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న



వారందరికి దశల వారీగా సహాయం వర్తింప చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, బీసీసంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్, స్టేషన్‌ఘన్‌పూర్ రాంరెడ్డి, జనగామ వినోద్‌కుమార్, పాలకుర్తి రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఇచ్చిన హామీల అమలులో పూర్తి విఫలం

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల ఐలయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల ఐలయ్య యాదవ్ విమర్శించారు. నియోజక వర్గ కేంద్రంలో నియోజక వర్గ ఇంచార్జీ పుట్ట రజనీకాంత్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులకు రూ. లక్ష పంట ఋణమాఫీ చేస్తామని చెప్పి నాలుగున్నర యేండ్ల కాలమైందని, సుమారు 26వేల కోట్లు అవసరర ఉండగా, కేవలం 11వందల కోట్లతో 5శాతం ఋణ మాఫీ చేశారని అన్నారు. ఇంకా నాలుగునెలల కాలంలో ఇంకెప్పుడు చేస్తారని, పూర్తిస్థాయిలో ఋణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట నియోజక వర్గ ఇంచార్జీ మరియా సురేఖ, రాష్ట్ర అధ్యక్షులు ముంజ వెంకట్రాజంగౌడ్, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మాదిరెడ్డి ధర్మారెడ్డి, రమేష్ యాదవ్, మోహన్ నాయక్, కుమారస్వామి, కలకోట రమేష్, దామోదర్, సోమనర్సయ్య, బొడ్డు సిద్ధిరాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మీద నేను చర్చకు సిద్ధం.. మీరు సిద్ధమా

తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ చైర్మన్, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి డాక్టర్ బెల్లయ్య నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

24 గంటలు ఉచిత విద్యుత్ పేరుతో కెసిఆర్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఆదివాసి ఛైర్మన్, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. గురువారం మానుకోటలో ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెల్లయ్య నాయక్ మాట్లాడారు. ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. విద్యుత్ సంస్థల దగ్గర కమిషన్ కొరకే కక్కుర్తి పడి ఉచిత విద్యుత్ అని కెసిఆర్ మభ్యపెడుతున్నారన్నారు. కెసిఆర్ రైతులను మోసం చేస్తున్నారనిన్నారు. ఉచిత విద్యుత్ పై చర్చించేందుకు తాను ఎక్కడైనా సిద్ధంగా ఉన్నానని కేసీఆర్, కేటీఆంలే సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈవిలేకరుల సమావేశంలో కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, గూడూరు మండల పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్, మాజీ పట్టణ అధ్యక్షులు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న, గూడూరు మాజీ మండల అధ్యక్షులు కత్తి వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు , పాల్గొన్నారు.

బీసీల లక్ష సాయానికి నాలుగొందల కోట్లా..

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్



బీసీల లక్ష సాయానికి నాలుగొందల కోట్లా.. సిగ్గుసిగ్గు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట కార్యదర్శి శంతన్ రామరాజు తీవ్ర ఆగ్రహం వెల్లగక్కారు. గురువారం స్థానిక పూలే జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీ నేతలు పాల్గొని ప్రభుత్వ వైఖరికి నిరసిస్తూ నినాదాలు ఇచ్చారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బీసీలను మోసగించే అంకానికి ప్రభుత్వం తెరలేపిందన్నారు. ఎందరో విద్యార్థులు మేధావుల, బలిదానాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రంలో బీసీల బ్రతుకులు బిచ్చగాళ్ల కంటే అధ్వాన్నంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. గత ఐదేండ్ల నుండి నయాపైసా ఋణం ఇవ్వకపోగా కులవృత్తులకు లక్ష సాయం పేరుతో బీసీలను ప్రభుత్వం నిట్టనిలువునా ముంచిందని తీవ్రస్వరంతో దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇరవైవేల మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే కేవలం నాలుగొందల కోట్లు మాత్రమే విడుదల చెయ్యడమేమిటని ప్రశ్నించారు. ఈపథకం కింద 5,200 కోట్లు కేటాయిస్తేనే అందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. క్రిమిలేయర్ విధానం తెచ్చి బీసీల ఐక్యతను విచ్ఛిన్నం చెయ్యాలని చూసిన ప్రభుత్వం లక్ష సాయం పేరుతో ఇంకోసారి బీసీలను వంచిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో బీసీ నేతలు గుంజె హన్మంతు, నలమాస విక్రంగౌడ్, తోట సురేష్, భోనగిరి ఉపేందర్, నల్ల ఆవేత్ పటేల్, రావిశెట్టి చంద్రశేఖర్, సాయి కుమార్ నేత, మైదం వీరన్న, వెలిశెట్టి శ్రీనివాస్, పుట్ట విష్ణు, ఐ.సురేష్, రాజు, అందె భాస్కర్, మూర్తి, గంద్రాతి మల్లేష్, గంగాధరి బాలరాజు, అన్నంగి రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు, నియామకాల ప్రక్రియ ప్రారంభించాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకష్ణ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధ్యాయుల బదిలీలపై హైకోర్టులో కేసు పరిష్కారం ఆలస్యం అయ్యే సూచనలు ఉన్నందున పదోన్నతులు, నియామకాల ప్రక్రియను ప్రారంభించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన యూట్యూబ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వేలాది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఏండ్ల తరబడి ఖాళీగా ఉండటంతో సబ్జెక్టు టీచర్లు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వేసవికి ముందే పూర్తి కావాల్సిన బదిలీలు కోర్టు స్టే కారణంగా నిలిచిపోయినవని, విద్యా సంవత్సరం ప్రారంభమైనా బదిలీల వివాదం పరిష్కారం కాలేదన్నారు. కనుక విద్యార్థుల ప్రయోజనం దృష్ట్యా హైకోర్టు తుది తీర్పుకు లోబడి తాత్కాలికంగా పదోన్నతులు, తద్వారా ఏర్పడిన ఖాళీల్లో నూతన ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూట్యూబ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు హరినాయక్ నాయకులు జి. సంజీవ, కె.శ్రీనివాస్‌కుమార్, ప్రసాద్, చంద్రశేఖర్, వెంకట్, వీరస్వామి రామకృష్ణ పాల్గొన్నారు.

బక్క తండలో వైద్య శిబిరం

నవతెలంగాణ-నరసింహులపేట

దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నరసింహులపేట మండలంలోని జయపురం శివారు, బక్కతండాలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరం లో మొత్తం 82 మంది కి వైద్య పరిక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు దంతాలపల్లి సిహెచ్ఓ బాలాజీ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ.తండాలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిపించడం , వర్ష కాలం లో వచ్చే మలేరియా, డేగ్యు చికెన్ గున్యా వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై తండవాసులకు అవగాహన కలిగించారు. ఈకార్యక్రమంలో ఎంఐ హెచ్ పి అవినాష్,‌ హెచ్ వి.సుజాత, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం విజయ .ఆశలు గణిత, విజయా.పాల్గొన్నారు.